

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 12 జనవరి 2025 12 పేజీలు




# సంక్రాంతికి....
# రైట్...రైట్...

- సెలవులు రావడంతో ఊళ్ళకు బయలుదేరిన జనం
- ప్రయాణికులతో కిక్కిరిసిపోయిన బస్టాండ్
- స్పెషల్ బస్సుల పేరిట చార్జీలు పెంపు
- ఇదే అదనుగా దోచుకుంటున్న ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్
- బస్టాండు స్టాళ్లలో రెట్లు పెంచిన వైనం
- అధికారుల చర్యలు శూన్యం ...
- ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

సంక్రాంతికి సెలవులు రావడంతో విద్యార్థులు, కుటుంబాలు వారి వారి సొంత ఊళ్ళకు ప్రయాణం అవుతున్నారు. దీనితో కరీంనగర్ బస్టాండు ప్రాంగణం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. బస్సులు దొరకక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు ఆర్టీసీ స్పెషల్ బస్సుల పేరిట చార్జీలు పెంచడంతో ప్రయాణికుల పై పండుగ భారం పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం అందించడంతో మిగిలిన పురుషులపై చార్జీలు పెంచడంపై ఆసనాన్ని వ్యక్తపరుస్తున్నారు. 2లో








## ప్రభుత్వ భూమికి రైతు బంధు

- అధికారులను అండదండలతో నిర్వాకం
- తంగళ్ళపల్లి మండలంలో మాజీ సర్పంచ్ భర్త భాగోతం

2లో

సూర్య, తంగళ్ళపల్లి

ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేయడమే కాకుండా దానికి పాస్ బుక్కులను పొంది రైతుబంధు, ప్రభుత్వ రుణాలను పొందడం... మరికొందరికి ప్రభుత్వం భూమిని కట్టబెట్టడంపై తంగళ్ళపల్లి మండలంలో జోరుగా చర్చ జరుగుతుంది.



| | | |
|---|---|---|
| Total Extent (Ac. Gts) 2.0000 | Nature of Land G. Land / Government Land / Government | Classification of Land Others |
| Market value of Survey no.(in INR) 450000 | Land Status Digital Signed | Land Type Assigned Land |
| Transaction Status Survey no / Sub-division is marked as Assigned Lands | | eKYC Status Aadhaar available & e-KYC completed |
| PPB Number T19090****** | | |

## ఇంటింటా సంక్రాంతి పిండి వంటలు

- సకినాలు, అర్షలు, గారెలు తయారీలో మహిళలు బిజీ బిజీ

సూర్య, హుజురాబాద్

2లో









ప్రజల అభ్యున్నతి కోసం

## రాజకీయాలకతీతంగా కలిసి పని చేయాలి

- కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్

- సిరిసిల్ల జిల్లాకు నవోదయ పాఠశాల మంజూరుకు కృషి
- కబ్జాకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి
- ప్రసాద్ పథకం కింద వేములవాడ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు
- దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

2లో

సూర్య, రాజన్న సిరిసిల్ల.



# ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయాలకతీతంగా కలిసి పని చేయాలి

## - కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయాల కతీతంగా నాయకులంతా కలిసి పని చేయాలని కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన దివ్యాంగులకు ఉపక రణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించా రు.ఈ కార్యక్రమంలో కేంద్ర హెూం శాఖ సహా యక మంత్రి వర్యులు బండి సంజయ్ మాట్లాడు తూ, దివ్యాంగులు మనోధైర్యం తో నిత్య జీవిత ం కొనసాగిస్తారని, దివ్యాంగులకు అండగా ఉండటం మనందరి బాధ్యతని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 69 లక్షల 54 వేలు విలువ చేసే 674 పరికరాలను 322 దివ్యాంగులకు అలింకో సంస్థ ద్వారా నేడు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.గతంలో వేములవాడ కేంద్రంగా 2 కోట్ల 50 లక్షల విలువ చేసే పరికరాలను 1930 మంది దివ్యాంగ సోదరి సోదరీమణులకు అందించామని అన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రాజకీయాల కతీతంగా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నాయకులంతా కలిసికట్టుగా పని చేస్తున్నామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, ఎన్నికల



తర్వాత అందరం ప్రజల కోసం నిజా యితీగా పని చేయాలని అన్నారు. కబ్జా చేసిన పేద ప్రజల భూములను అధికారులు వెంటనే స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కలెక్టర్ కు సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో నవోదయ పాఠశాల మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కలిసి ప్రతిపాదనలు పంపామని అన్నారు. ప్రసాద్ స్కీం కింద వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం నమూనాలు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.కార్పొరేటర్ స్థాయి నుంచి తాను నేడు కేంద్ర మంత్రి స్థాయి గా ఎదిగానని, కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి పరిధిలో అభివృద్ధికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటానని అన్నారు. ధరణి ద్వారా జరిగిన అవక తవకలను సరి చేయాలని కేంద్ర మంత్రి కోరారు.జిల్లాలో దివ్యాంగులకు ఉపాధి కల్పన కోసం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం, ప్రతి ఒక్కరికి 18 వేల వరకు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని కేంద్ర మంత్రి ప్రశంసించా రు. రాబోయే రోజులలో ఇటువంటి కార్యక్రమా లు మరిన్ని చేయాలని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు కరీంనగర్ జిల్లాలో గొప్ప స్థాయికి ఎదగడం తన వ్యక్తిగతంగా చాలా సంతోషంగా ఉందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 9 వేలకు పైగా దివ్యాంగులకు ఫించన్ పంపిణీ చేస్తున్నామని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చోరువతో దివ్యాంగులకు ప్రభు త్వ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన వాహనాల పెట్రోల్ ఇక్కడ నుంచే తీసుకునే విధంగా, దీని ద్వారా దివ్యాంగులకు ప్రత్యేకంగా ఆదాయం లభించే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. నేడు జిల్లాలో 322 మంది దివ్యాంగులకు 674



ఉపకరణాలు పంపిణీ చేస్తున్నామని, భవిష్యత్తులో మరోసారి క్యాంప్ నిర్వహించే పెండింగ్ ఎవరైనా దివ్యాంగులు ఉంటే వారికి పంపిణీ చేసేందుకు చర్యలు చేపడతామని, అదేవిధంగా కొంతమంది దివ్యాంగులకు ప్రత్యేకంగా జైపూర్ నుంచి కాలు తయారుచేసి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు.రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలతో చర్చించి వేములవాడ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను సీ.ఎస్.ఆర్ కింద అభివృద్ధి చేయాలని అన్నారు. పిల్లలకు ఐఐటి, నీట్ శిక్షణ ఇట్టి ఇచ్చేందుకు సహకారం అందజేయాలని, సిరిసిల్ల జిల్లాలో నవోదయ పాఠశాల మంజూరుకు కృషి చేయాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, అలింకో ద్వారా ఆగస్టు 4 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు క్యాంపు నిర్వహించి 675 మంది దివ్యాంగులను ఎంపిక చేసి 65 లక్షల పైగా విలువగల ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. దివ్యాంగులకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కేంద్ర మంత్రి వర్యులను, ప్రభుత్వ విప్ లను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వికలాంగుల సంక్షేమం అధ్యక్షులు రాము, సిరిసిల్ల మున్సిపల్ చైపర్సన్ కళా చక్రపాణి , వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## అప్రజాస్వామ్య చేష్టలతోనే కౌశిక్ రెడ్డి పై కేసులు

**సూర్య జమ్మికుంట**



ఎమ్మెల్యేగా హుజురాబాద్ ప్రజలకు బాధ్యత వహించాల్సింది పోయి అధికారులపై ప్రభుత్వంపై అప్రజాస్వామికంగా ఇష్టారీతిన స్పందిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నందుననే కౌశిక్ రెడ్డి పై కేసులు నమోదు అవుతున్నాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొ లుగురి సదానందం విమర్శించారు తనపై కాంగ్రెస్ ప్రభుత్వం 30 కేసులు పెట్టిందని కౌశిక్ రెడ్డి ఆరోపించడాన్ని సదయ్య తప్పుపట్టారు గతంలో కాంగ్రెస్ లో ఉన్నప్పుడు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను పేలుస్తానని ప్రకటించి అనంతరం టిఆర్ఎస్ లో చేరి అనేక వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కౌశిక్ రెడ్డి కేసుల పాలయ్యాడని స్పష్టం చేశారు ఎన్నికల ప్రచారంలో తప్పుడు మాటలు మాట్లాడడం ఇతర నాయకులను అన్ పార్లమెంటరీ పదాలతో విమర్శించడంతోపాటు ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని ఆధారాలు లేకుండా విమర్శించినందువల్లనే చట్ట ప్రకారం కేసులు నమోదయ్యాయని అని స్పష్టం చేశారు ఇప్పటికైనా హుజురాబాద్ ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ ప్రాంత అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీకి బే షరతుగా క్షమాపణ చెప్పాలని మొ లుగూరి సదానందం డిమాండ్ చేశారు

## భారత వరల్డ్ రికార్డు గ్రహీత సత్యం గౌడ్‌కు పలువురి అభినందన

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో భారత వరల్డ్ రికార్డు పొందిన ప్రజా కవి, మానవ విలువల పరిరక్షణ సమితి అధ్యక్షులు నాగుల సత్యం గౌడ్ ను పలువురు సాహిత్యాభిమానులు అభినందించారు. హుజురాబాద్ ప్రాంతంలో తన రచనలతో ప్రజల్లో ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థుల్లో దేశభక్తిని, సమాజ సేవ పట్ల అనురక్తిని, నైతిక విలువలను పెంపొందించడానికి కృషి చేశారు. గతంలో ఆయనకు పలు అవార్డులు, ప్రశంసలు లభించాయి. కాగా భారత వరల్డ్ రికార్డు పురస్కారం రావడం పట్ల రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, పలువురు విద్యాభిమానులు అభినందించారు.

## ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడుకి సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక టిఎన్జీవోల సంఘ భవనంలో తెలంగాణ ఎన్జీవోలసంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ని టిజీవో సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ గౌడ్ కార్యదర్శి డాక్టర్ అరవింద రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛం మిచ్చి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా టిజీవోల రాష్ట్ర సంఘం ముద్రించినటువంటి 2025 డైరీ, జిల్లా క్యాలెండర్ ను మారం జగదీశ్వర్ కి ,అదేవిధంగా కరీంనగర్ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీజీవోల సంఘం రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు సమర్ సేన్ టిజీవోలు సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు లక్ష్మీనరసింహారావు రాంమోహన్ టీఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ సర్దార్ హర్మేందర్ సింగ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా నరేష్ గౌడ్

**సూర్య, వీణవంక**




వీణవంక మండల బిజెపి శాఖ అధ్యక్షులుగా బత్తిని నరేష్ గౌడ్ శనివారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మరొక్కసారి భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షులుగా నియామకానికి సహకరించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మా గురువు జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, జిల్లా నాయకులకు, మండల నాయకులకు, బూత్ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీని వీణవంక మండలంలో మరింత ముందుకు తీసుకువెళ్లడంలో నా శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సంక్రాంతికి ...రైట్...రైట్ ....

(మొదటి పేజి తరువాయి)

ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలపై ప్రయాణికులు మొగ్గు చూపిస్తున్నారు ఇదే అదనుగా ప్రైవేట్ వాహనాలు ప్రయాణికుల వద్ద అధిక చార్జీలను వసూలు చేస్తున్నారు.పండుగ వెళ్లాలని తాపత్రయంతో ఉన్న ప్రయాణికులు తప్పని పరిస్థితిల్లో అధిక ధరలను చెల్లించి ప్రయాణం చేయాల్సి వస్తుంది.బస్టాండ్ స్టాల్స్ లో జరిగే క్రయ విక్రయాలు పండుగ సందర్భంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఆర్టీసీ సిబ్బంది గాని అధికారులు గానీ వీటిపై నిఘా లేకపోవడంతో వ్యాపారుల ఇష్టరాజ్యం నడుస్తుంది. దొరికిందే అదనుగా ఆర్టీసీ, ప్రైవేట్ వాహనాలు, ఆర్టిసి బస్టాండ్లో స్టాల్స్ ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటింటా సంక్రాంతి పిండి వంటలు

### సకినాలు, అర్షలు, గారెలు తయారీలో మహిళలు బిజీ బిజీ

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ ప్రాంతంలో సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకోవడానికి ప్రజలు సిద్ధమవుతుండగా మహిళలు పండగ సందర్భంగా పిండి వంటలు సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ సాంప్రదాయ పిండి వంటలైన సకినాలు, అర్షలు గారెలు చేగోడీలు సిద్ధం చేయడంలో మహిళలు బిజీబిజీగా ఉన్నారు. తెలంగాణ ప్రాంతంలో మార్గశిర మాసంలో ఎవరి ఇంటికి వెళ్లిన మొదట వారికి తినడానికి పెట్టేది సకినాలే అంటే అతిశయోక్తి కాదు. సకినాలు అంటే తెలంగాణ ప్రాంత ప్రజలకు అంత అవినాభావ సంబంధం ఉంటుంది. పంటలు చేతికొచ్చి ప్రతి ఇంట్లో ధాన్య రాసులు విరివిగా ఉంటాయి. ప్రజలకు ఇష్టమైన సకినాలను బియ్యపు పిండితో తయారుచేస్తారు. మొదట బియ్యాన్ని కడిగి నానబెట్టి ఒక గుడ్డపై ఆరబోస్తారు. ఆరిన తర్వాత బియ్యాన్ని మెత్తగా పట్టించి నువ్వులు, ఓమ, జిలకర కలిపి సకినాలు చేస్తారు వాటిని నూనెలో కాల్చిన తర్వాత అందరూ ఇష్టంగా తింటారు. సకినాలను కొంతమంది చకినాలని చక్రాలని పిలుస్తుంటారు. పచ్చిమిర్చి తో చేసిన కారంతో కానీ టమాటా చట్నీతో కానీ తింటారు. సకినాలు చేయడానికి ఇరుగుపొరుగు వారి సహాయాన్ని తీసుకుంటారు. సంక్రాంతి పండుగకు ప్రత్యేకంగా వీటితోపాటు అరిసెలు, గారెలు, చేకోడీలు మురుకులు చేస్తారు ఎన్ని పిండి వంటకాలు ఉన్నా సకినాలదే ప్రత్యేకమని చెప్పవచ్చు. సకినాలు పిండి వంటలుగా మాత్రమే కాకుండా తెలంగాణ సాంప్రదాయానికి గుర్తులుగా ఉంటాయని చెప్పవచ్చు.

## ప్రభుత్వ భూమికి రైతు బంధు

(మొదటి పేజి తరువాయి)




వివరాల్లోకి వెళితే తంగళ్ళపల్లి మండలం సారంపెల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సిరిసిల్ల జ్యోతి భర్త పరశురాములు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 464/13/1/6 రెండు ఎకరాల భూమిని పట్టా చేయించుకుని, ధరణి ద్వారా పాస్బుక్ పొంది మోకా మీద లేకుండానే రైతుబంధు,ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తంగళ్ళపల్లి లో క్రాఫ్ లోన్ కూడా తీసుకున్నాడు.దీనిపై క్రాఫ్ లోన్ కూడా మాఫీ అయింది. 464 సర్వే నెంబర్ లో 81 ఎకరాల 28 గుంటల ప్రభుత్వ భూమి ఉంది దీనిలో చాలామందికి సిరిసిల్ల పరుశురాములు డబ్బులు తీసుకొని అధికారులతో కుమ్మక్కై పట్టాలు ఇప్పించాడని ప్రజలు తెలుపుతున్నారు.ఇటీవల కాలంలో కంచాల గుర్రైన ప్రభుత్వ భూములను తెలియజేస్తున్న క్రమంలో సంచుల కుమారస్వామి కలెక్టర్ కు తన భూమి తిరిగి ఇచ్చే సమయంలో కలెక్టర్ ముందే మాజీ సర్పంచ్ భర్త పాస్ బుక్ ఇప్పివ్వడానికి డబ్బులు డిమాండ్ చేశాడని, తన దగ్గర అంత డబ్బులు లేక పాస్ బుక్ తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ఏ విషయంపై చర్యలు తీసుకొని భూకబ్జాదారులకు తగిన శిక్ష విధించారని ప్రజలు కోరుకుంటున్నారు.



## హుజురాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షులుగా రాజు

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షుడిగా హుజురాబాద్ పట్టణంలో గాంధీ నగర్‌కు చెందిన తూర్పాటి రాజు నియమితులు అయ్యారు. ఆయన ఆర్ఎస్ఎస్, విహెచ్పి, ఏబివిపి లలో వివిధ హెూదాల్లో పని చేశారు. తనకు సహకరించిన ఎంపి బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు జి. కృష్ణారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాజు అన్నారు.

## నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ పథకాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్రంలోని నేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రకటించిన మూడు పథకాలు వారి జీవితాల్లో వెలుగులు నింపాయని లాల్ బహుట చేనేత పవర్ లూమ్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పంతం రవి, పద్మశాలి సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు గోలి వెంకటరమణ అన్నారు. శనివారం పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణలోని నేతన్నల కుటుంబాల ఆర్థిక అభివృద్ధి, భవిష్యత్తు భద్రత కోసం ప్రకటించిన మూడు పథకాలను తెలంగాణలోని నేతన్నల కుటుంబాలు స్వాగతిస్తున్నాయన్నారు. ప్రధానంగా తెలంగాణలోనే అత్యధిక నేత కార్మికులు ఉన్న



సిరిసిల్లలోని కార్మిక వర్గం,ఆసాములు పరిశ్రమ అనుబంధ సంఘాల వారందరూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాలు అన్నీ ఓట్ల సీట్ల రాజకీయాలు చేశాయని, క్షేత్రస్థాయిలో కార్మికుల, ఆసాముల కుటుంబాల సమస్యలను పరిశీలించకుండా వారి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే తాత్కాలిక ఉపశమనాలు అందించాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన అందరికీ కుటుంబాల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అవసరమైన పథకాలను తీసుకురావడం పట్ల వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. పథకాల తీసుకురావడానికి కృషిచేసిన చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తోపాటు వస్త్ర పరిశ్రమ బాగోగుల కొరకు అహర్నిశలు పాటుపడుతున్న సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి నేతన్నల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మండల సత్యం, పవర్ లోన్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అధ్య వేణు తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయి ధ్వంసం

### - 26.437 కేజీల గంజాయిని కాల్చి బూడిద చేసిన పోలీసులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వివిధ కేసులలో పట్టుబడ్డ26.437 కిలోల నిషేధిత గంజాయిని డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షణలో అధికారులు ధ్వంసం చేశారు. శనివారం మనకొండూర్ మండలం, ఈదులగట్టపల్లి లోని వెంకటరమణ ఇన్సినేటర్స్ కామన్ బయో మెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ సెంటర్లో నేషనల్ డ్రగ్ డిస్పోజల్లో భాగంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన 83 కేసులలో స్వాదీనపరచుకున్న నిషేధిత గంజాయిని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో



శాస్త్రీయ పద్ధతిలో కాల్చివేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని పీడిస్తున్న అతి పెద్ద సమస్య గంజాయి మత్తు పదార్థాలే అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి తమ అమూల్యమైన భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్థవంతంగా నిరోధిస్తున్నారన్న ఎస్పీ, పోలీసుల స్వాధీనంలో ఉన్న మిగతా గంజాయిని కూడా విడతల వారీగా చట్ట ప్రకారం తగులబెట్టుట జరుగుతుందని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై పీడీ యాక్టులు నమోదు చేసి చటపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిసిర్బీ సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన అంటే ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులా?

**సూర్య చందుర్తి**

ప్రజా పాలన అంటే ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడమేనా, 125 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ఘన చరిత్ర ఇదేనా అంటూ బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల ఎల్లయ్య ఘాటుగా విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైన శనివారం కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని మేకల ఎల్లయ్య తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రతిపక్షాలతో పాటు ప్రశ్నించే గుంతలపై భౌతిక దాడులు చేసే నూతన సంస్కృతికి బీజం వేసిందని మండిపడ్డారు.



ఎన్నుకున్న ప్రజలతో పాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకుల పై, పార్టీ కార్యాలయాల పైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు అని మండిపడ్డారు. గత పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని, ప్రజాస్వామ్యంలో దాడులకు తావులేదని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలని హితువు పలికారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై తక్షణమే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ డప్పుల అశోక్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరగోని రమేష్, చంటి బాబురావు, దుమ్మా ఆనందు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



విద్యార్థులలో విజ్ఞానాన్ని, మేధస్సు, వినోదాన్ని పెంపొందించుటకు శనివారం సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రలకు తీసుకెళ్లారు. ఈ విజ్ఞాన యాత్రలో భాగంగా శనివారం హైదరాబాదులోని చారిత్రక చార్మినార్, నెహ్రూ జంతు ప్రదర్శనశాల, సాలార్జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్క్, సెక్రటేరియట్, అంబేద్కర్ స్టాచ్యూ,అమరవీరుల జ్యోతిలను సందర్శించారు. విజ్ఞాన యాత్రలో పాఠశాల హెచ్.ఎం కే.గణేష్, ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, నందిని, సౌమ్య, త్రివేణి, చందన, కరుణలతో పాటు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్ అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యక్తి రిమాండ్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామ శివారులో ఎస్సై బి రామ్మోహన్, సిబ్బంది పీసీ నరేందర్‌తో సంయుక్తంగా పెట్రోలింగ్ చేస్తుండగా, ఒక ఆటోలో పిడిఎస్ రైస్‌ను గుర్తించి డ్రైవర్‌ను విచారించగా, అతను ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని సేకరించి దుబ్బాకకు చెందిన విభూది రాజేష్ కు అమ్ముతున్నానని తెలిపాడని, అదే సమయంలో టాటా యోధ వాహనంను చెక్ చేయగా అందులో పిడిఎస్ రైస్ ఉండగా ఆటోలో విభూది రాజేష్ తండ్రి ముత్తయ్య వయసు 23 సంవత్సరాలు దుబ్బాక గ్రామము అనే అతనిని అదుపులోకి తీసుకొని, 8 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, ఒక ఆటో, ఒక టాటా యోధ మినీ వ్యాన్‌ను సీజ్ చేసి అక్రమంగా పిడిఎస్ వ్యాపారం చేస్తున్న విభూది రాజేష్‌ను రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## ఫైర్ ఇంజన్‌తో రాజన్న ఆలయ శుద్ధి

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ గోపురాలను, కమాన్లను శనివారం ఫైర్ ఇంజన్ సహాయంతో ఫైర్ సేఫ్టీ సిబ్బంది శనివారం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీ సిబ్బంది మాట్లాడుతూ రానున్న



మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయ గోపురాలను ఫైర్ ఇంజన్ సహాయంతో శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. రాజన్న సన్నిధిలో మహాశివరాత్రి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముస్తాబు అవుతున్నాయి.

## ప్రభుత్వ భూమి కబ్జా కేసులో ఇద్దరి రిమాండ్

### - సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన నిందితుల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే భూ కబ్జా కేసుల్లో పలువురు బిఆర్ఎస్ కీలక నాయకులను అరెస్టు చేసి కేసులు నమోదు చేసిన పోలీసులు తాజాగా మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. సిరిసిల్ల పట్టణ పరిధిలోని పెద్దూర్ లో గల ప్రభుత్వ భూమి కబ్జాకి గురైదని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు సిరిసిల్ల తహసిల్దార్ విచారణ చేపట్టగా భూమి కబ్జా నిజమేనని తేలినట్లు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. సిరిసిల్ల తాసిల్దార్ ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి పెద్దూరు గ్రామానికి చెందిన సాలేంద్రి బాలరాజు, గంగుల బాలయ్య అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు అయిన తెలిపారు. భూముల కబ్జాలో వీరికి సహకరించిన ఇతర వ్యక్తులపై, ఉద్యోగులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ వెల్లడించారు.

## జాతీయ పక్షిని ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన రైతు

**సూర్య ముస్తాబాద్**



జాతీయ పక్షి అయిన నెమలిని ఓ రైతు అటవీ శాఖ అధికారులకు అప్పగించిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.రైతు తెలిపిన వివరాల ప్రకారం బంధనకల్ గ్రామానికి చెందిన బాలకిషన్ అనే రైతు తన పొలంలో శనివారం ఉదయం ఎగుర లేని స్థితిలో ఉన్న నెమలిని గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాడు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో నెమలిని ఫారెస్ట్ అధికారులకు అప్పగించాడు.నెమలి పూర్తి ఆరోగ్యంగా ఉందని, పొలంలో వేసే రసాయనాలను పీల్చుకుని నెమలి ఎగురలేని స్థితిలో ఉందని బీట్ ఆఫీసర్ రమేష్ తెలిపాడు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను శనివారం నిర్వహించారు. ఈ పోటీలో సిరిసిల్ల నియోజకవర్గంపై వేములవాడ నియోజకవర్గం కెప్టెన్ ఆకుల శ్రీనివాస్ టీం13 పరుగుల తేడాతో విజయం సాధించింది. రనర్‌గా సిరిసిల్ల నియోజకవర్గం నిలిచింది. మాన్ అఫ్ ది మ్యాచ్‌గా శ్రీనివాస్, మ్యాన్ అఫ్ ది సీరిస్ చందన్ కైవసం చేసుకున్నారు.

## ఇల్లంతకుంట మండల బిజెపి అధ్యక్షులుగా అనీల్ కుమార్

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా, కందికట్కూరు గ్రామానికి చెందిన భూమల్ల అనీల్ కుమార్ నియమించినట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. భూమల్ల అనీల్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియామకం చేసిన కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమల అంజన్న బాస సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు గుర్రాల వెంకటరెడ్డి, సాయిని మల్లేశం, గుజ్జ శ్రీనివాస్, మాడ వెంకట్ రెడ్డి, కన్నవేణి ఓదేలు, మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ జిల్లా నాయకులు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com





# రైతాంగానికి ప్రథమ ప్రాధాన్యం

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

వ్యవసాయం, రైతాంగానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో శనివారం ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాగు నీటి సరఫరా మేడిగడ్డ, అన్నారం సుందిళ్ళ కుంగిపోయాయి. దీంతో కాళేశ్వరం ద్వారా సాగు నీరు అందించే భారం ఎస్ ఆర్ ఎస్ పి పై పడుతున్నప్పటికి సాగు నీటికీ ఇబ్బంది లేకుండా పది లక్షల ఎకరాలకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కాళేశ్వరంలోటు కనపడకుండా చర్యలు చేపట్టారు.ఖరీఫ్‌లో ఉమ్మడి రాష్ట్రం కన్న ధాన్యం అధికంగా దిగుబడి వచ్చింది. బీజేపీ ఏ రాష్ట్రంలో కూడా రైతులకు రుణ మాఫీ చేయడం లేదు. రుణ మాఫీ చేయాలనే ఆలోచన కూడా



చేయడం లేదు. రైతులను రుణ విముక్తులను చేసేందుకు రుణ మాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే అన్నారు.బీజేపీ ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిది కింద రైతులకు ఎంత భూమి ఉన్న కేవలం 6000 మాత్రమే ఇస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎకరానికి 12000 ఇస్తుందని అన్నారు. రోళ్ళ వాగు ఎనిమిదేళ్లుగా పూర్తి కాకపోవడంతో సాగు నీటి సమస్య ఏర్పడింది.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరిలో నీరు లేక ఎత్తిపోతల పై ఆధారపడిన రైతులు ఆందోళన చెందడం తో కలెక్టర్ తో సమీక్ష సమావేశమ నిర్వహించి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళినం. రైతులను ఆదుకోవాలని సంకల్పం తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తమ అనుభవం తో పంటల సాగు కు నీటి విడుదలకు ఇంజనీర్లను మెప్పించి, ఒప్పించి నీటి విధులకు కృషి చేశారు.రోళ్లవాగు పూర్తి చేసి ఉంటే ధర్మపురి రైతులు సాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది కాదు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కమీషన్ల పై దృష్టి పెట్టి రైతులను విస్మరించింది అని ఆరోపించారు. ఈ సమావేశం లో నాయకులు గాజేంగి నందయ్య, బండ శంకర్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎదుర్కోవడానికి సిద్ధం

## - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**సూర్య జగిత్యాల**

ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎదుర్కోవడానికి సిద్ధం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. శని వారం జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన కొన్ని రోజులుగా కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ కేస్ విషయంలో కావాలని అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, గ్యారంటీలు, హామీలు అమలు చేయడం లేదు తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, టి యస్ ను టి జిగా మార్చడం ఇటువంటి మార్పులే రైతు



రుణమాఫీ ఇంకా కాలేదు, రైతు భరోసా ఏది, 15 వేలు ఇస్తామని 12 వేలు ఇస్తామని చెప్పడం హామీలు, ప్రభుత్వ వైఫల్యం గురించి మాట్లాడుతు న్నందున కేటీఆర్ పై అక్రమ కేసులు పెడుతు న్నారని, ప్రజల ద్రుష్టి మరలుస్తున్నారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడటం మంచి పద్ధతి కాదని చెప్పారని దీనికి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ పెద్దలు మీరు కూడా సీఎం కి చెప్పండి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని మేము మా ప్రభుత్వం అధికారంలో ఉన్న రోజుల్లో ఇటువం టి మాటలు మాట్లాడలేదని గుర్తు చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవితలపై అనుచి తంగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, జగిత్యాల రూరల్ ఆయిల్నేని ఆనంద్ రావు, సారంగాపూర్ మండల అధ్యక్షుడు తెలు రాజు, రాయికల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యం రావు, చాంద్ పాషా,నరేష్, వొద్నాల జగన్, రమేష్, చందు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

## - పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, అదనపు రెవెన్యూ కలెక్టర్ లత, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, కాంగ్రెస్ నాయకులు, వడ్డెర సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి, జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి యాదగిరి, తిరుపతి, మహేశ్, యాదగిరి, శంకర్, రాజ్ నర్సయ్య, రాజేందర్, ఎల్లేశ్, వడ్డెర సంఘ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావే శంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి అధికారకంగా నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఎమ్మెల్సీ హర్షం వ్యక్తం చేశారు. వడ్డెర జాతి కులస్తులకు భవన నిర్మాణ కార్యక్రమంలో వారిది ప్రధాన పాత్ర వారికి మైనింగ్‌లో కానీ ప్రభుత్వ పరంగా ప్రత్యేక పర్సంటేజ్ కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలలో కుల సంఘ సభ్యులతో పాటు అధికారులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై అండగా ఐజేయు

## - ఐజేయు నూతన సభ్యత్వాలు ప్రారంభం

**సూర్య ఎండపల్లి**



సమాజంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తమ కలం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారంలో చొరవ చూపుతున్న కలం కార్మికుల సమస్యల పై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు సంఘం పోరాడుతుందని ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క లక్ష్మణ్ యాదవ్, ఎండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్ లు పేర్కొన్నారు శనివారం, మండలంలోని రాజారాంపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఐజేయు సభ్యత నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నక్క లక్ష్మణ్ యాదవ్ సమక్షంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్ ఆద్వర్యంలో ప్రారంభిం చారు. మండలానికి సంబంధించి నూతన సభ్యత్వ, నమోదు సభ్యత్వ పునరుద్ధరణ సభ్యత్వాలను జర్నలిస్టులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులుగా సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులు సభ్యత్వాలను సద్వినియోగం చేసుకోవాలని, నక్క లక్ష్మణ్ యాదవ్,నల్లాల కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా సభ్యత్వం పొందిన పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం

**సూర్య మెట్‌పల్లి**



ధనుర్మాసం సందర్భంగా పట్టణంలోని శ్రీ లక్ష్మి నృసింహ స్వామీ దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పురోహితుల మంత్రోచ్ఛారణల మధ్య గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పర్మి నర్సయ్య, ఆర్మూర్ నరేందర్, మగ్గిడి సురేష్, కౌన్సిలర్ జక్కని సుజాత కుందన్, తోపారపు నాగయ్య, వల్గొట్ పురుషోత్తం, తోపారపు రాజేందర్, కమటం శరత్, పడిగెల వెంకటేష్, మంచాల శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

# ఐమాస్ లైట్లు ప్రారంభించిన డాక్టర్ బోగ శ్రావణి

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తుంగూరు,ఎస్సి కాలనీ కందెనకుంట గ్రామంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ ఫండ్ ద్వారా మంజూరైన ఐమాక్స్ లైట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్.బోగ శ్రావణి శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల అధ్యక్షులు అడెపు నర్సయ్య, బీర్పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్, మండల ప్రధాన కార్య దర్శి కందుకూరి లక్ష్మణ్,ఓగుల అజయ్,బండారి రవి, గర్వకుర్తి రమేష్, మాజీ సర్పంచ్ గంగరాజం, మాజీ వార్డ్ మెంబర్ రాజన్న,ఉయ్యాల స్వామి, కటిక రెడ్డి సతీష్, మాజీ వార్డ్ మెంబర్ కొమ్మే నర్సయ్య, బూట్ల మార్కండేయ మెరుగు గంగాధర్,సతీష్, గ్రామ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# నిఖిల్ భరత్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి కల ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తుల్లో హరిదాసు వేషధారణలో, గంగిరెద్దుల విన్యాసాలతో భోగి మంటలు వేసి, పతంగులు ఎగరవేసి, పిండి వంటలు చేసి అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ వి.బి మహర్షి విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో ఫౌండర్ వాణి మహర్షి, అనిత, దైసి, కృపారాణి, రాధా, స్వరూప, కావేరి, శాంతి, స్రవంతి, దివ్య రాణి, రామలక్ష్మి, జీవన, సంధ్య రాణి, సుజాత, సమత, స్వామి, రాజ్ కుమార్, ప్రశాంత్,సంజీవ్,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రముఖులు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం కరీంనగర్ జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి ప్రతిమ అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ కుటుంబ సమేతంగా వేరువేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, మల్యాల తాసిల్దార్, మునీందర్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం కొల్వాయికి చెందిన కస్తూరి బాపన్న (47) శనివారం తెల్లవారుజామున తుంగూరు గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. తుంగూరు శివార్లలోని తన పొలానికి కాలువ ద్వారా నీరు వస్తున్నాయా, లేదా అని చూడటానికి వెళ్ళి, ఒడ్డు వెంబడి నడుచుకుంటూ వెళుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి నరిగె తిరుపతి వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. మృతుని భార్య కస్తూరి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీర్పూర్ ఎస్సై కుమారస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
ఆదివారం 12 జనవరి 2025


# సహకార సంఘం ద్వారా 3.69లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణ

**- జిల్లాలోనే అత్యధికంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన మంథని సహకార సంఘం**

**- రూ.82.39కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని**

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని (34) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ ఖరీఫ్ 24-25 సీజన్ లో 5237 మంది రైతుల నుంచి 3లక్షల 69వేల 839.20 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు జరిపి పెద్దపల్లి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఖరీఫ్ 24-25సీజన్‌లో మంథని ఏఎంసి, గుంజపడుగు, పవర్ హౌస్ కాలనీ, పుట్టపాక, నాగారం, విలోచవరం, ఎక్లాస్ పూర్, ఖానాపూర్, గోపాల్ పూర్, నాగెపల్లి, వెంకటాపూర్, లక్కేపూర్, మహబూబ్ పల్లి, శ్రీరాంనగర్, గుమ్నూరు, అక్కెపల్లి, మల్లెపల్లి, పోతారం, ఆరెంద, అడవిసోమన్ పల్లి, గంగాపురి, గద్దలపల్లి, చిన్న ఓదాల, బిట్టుపల్లి, గాజులపల్లి, కాకర్లపల్లి, సిరిపురం, నగరంపల్లి, మల్లారం, ఆంగ్లూరు, సూరయ్య పల్లి, కన్నాల, స్వర్ణపల్లి, ఖాన్ సాయిపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సహకార సంఘం ద్వారా కొనుగోళ్లు జరిపినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 4983 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో సుమారు రూ.82కోట్ల 39లక్షల 90వేల 656 జమ అయ్యాయని, మిగతా 254మంది రైతుల చెల్లింపులు రూ.3కోట్ల 35లక్షల 41వేల8 వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. అంతేగాకుండా సన్న



రకాలు విక్రయించిన రైతులకు క్వింటాళ్‌కు రూ.500 రైతుల బ్యాంక్ ఖాతాల్లో అదనంగా జమ అవుతున్నాయని తెలిపారు. వరి ధాన్యం కేంద్రాల నిర్వహణ సజావుగా సాగేందుకు అన్ని రకాల సహకరించిన ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా సహకార శాఖ అధికారి, పౌర సరఫరాల శాఖ డిఎం, డిఎస్ ఓ, వ్యవసాయ శాఖ అధికారి, సహకార శాఖ మానిటరింగ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, రైస్ మిల్లర్లు, హమాలీలు, సంఘ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లలకు సాంప్రదాయాలు నేర్పాలన్నదే క్రీసెంట్ సంస్థల ధ్యేయం

**- ఆకట్టుకున్న రంగవల్లులు - మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి. జమీరుద్దీన్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలన్నదే తమ క్రీసెంట్ పాఠశాలల ఉద్దేశమని కాల్వ శ్రీరాంపూర్ క్రిసెంట్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎండి జమీరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ ఎండి జాఫర్ లు అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని క్రిసెంట్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జమీర్ పాల్గొని వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, పిండి వంటల తయారీ, వ్యవసాయ పనులు, బొమ్మల కొలువులతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. ముందస్తు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు






నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జమీర్, వైస్ ప్రిన్సిపాల్ జాఫర్ లు మాట్లాడుతూ విద్యార్థులకు పండగల విశిష్టత సంస్కృతి సాంప్రదాయాల గురించి అర్థమయ్యేలా వివరించడం కోసమే పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించామన్నారు. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ముందస్తు సంక్రాంతి వేడుకలను విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మన సంస్కృతి సంప్రదాయాలు పిల్లలకు కచ్చితంగా తెలియాలని ఆ దిశగా క్రీసెంట్ పాఠశాలలు పని చేస్తున్నాయని అభినందించారు. పిల్లలకు తల్లిదండ్రులకు బహుమతులు ప్రధానం చేయడమే కాకుండా భోగి పళ్ళు పోసే అవకాశాన్ని కల్పించినందుకు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థుల పేరెంట్స్ లో మొదటి బహుమతి సిహెచ్ సమత, రెండవ బహుమతి డి సౌందర్య, మూడవ బహుమతి యం మౌనిక, ప్రోత్సాహక బహుమతి టి స్రవంతి, విద్యార్థుల్లో మొదటి బహుమతి బి అక్షిత, ఆల్ మాస్, రెండవ బహుమతి జి అక్షిత, త్రిలోక్య లు గెలుపొందగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎండి జాఫర్, ఉపాధ్యాయులు ఎండి ఫర్జానా, బైరి రాజ వీరు, కృష్ణారెడ్డి, పద్మజ, మమత, నజీమ్, ఆలీ, షరీఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులున్నారు.



## అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన మిర్జంపేట్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట్ గ్రామంలో అయ్యప్ప స్వాముల దీక్షాపరుల ఆధ్వర్యంలో స్థానిక రామా లయ ఆవరణ అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగింది. గత 41 రోజులు దీక్ష భూని శనివారం స్థానిక రామాలయం ఆవరణలో ఇరుముడి కట్టుకుని శబరికి తరలి వెళ్లారు. ఇరుముడి కట్టుకొని పురవీధుల గుండా అయ్యప్ప స్వామి నామస్మరణతో, భజనలతో, ఆటపాట లతో స్వాములు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ ఎంపీటీసీ దంపతులు పోచాల సదానందం గౌడ్-శైలజ, అయ్యప్ప గురు స్వామి గూడెపు సాంబశివరెడ్డి, స్వాములు ఉయ్యాల నరసయ్య, ఎలగందుల హనుమంతు, కేశ వేణి సాగర్, తిరుపతి రెడ్డి, శ్యాంసుందర్, సతీష్, రమేష్, ప్రణయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ప్రచారం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



సంక్రాంతి సెలవుల సందర్భంగా ఈనెల 11 నుండి 16 వరకు ఆరు రోజులు జరుగు భగవద్గీత ప్రచారంలో భాగంగా శనివారం పెద్దపల్లి మండలం అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఇందూ జ్ఞాన వేదిక ఉత్తర తెలంగాణ కమిటీల ఆధ్వర్యంలో ధర్మ ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంతం ప్రతి జీవరాశి శరీరంలో ఇమిడి ఉన్నదని, శరీర యంత్రాంగం త్రైతము మీదనే ఆధారపడి ఉన్నదని, నేను జీవుడను శరీర చైతన్యానికి ఆత్మ కారణమని పరమాత్మ సాక్షి భూతుడని తెలుసుకోవడమే మానవ జీవిత లక్ష్యమని అవగాహన కల్పిస్తూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర స్వామి వారు రచించిన అనుభవ జ్ఞానమైన వంద ఆధ్యాత్మిక గ్రంథాలను ఇంటింటా పరిచయం చేయగా ప్రజలు త్రైత సిద్ధాంత గ్రంథాలు ఆసక్తిగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక తెలంగాణ కమిటీ అధ్యక్షులు, సభ్యులూ నిరంజన్,రాజు,రవీందర్ రెడ్డి,దేవేంద్ర,నాగిరెడ్డి,సతీష్ చారి,శంకర్, సాయి వెంకటే, రాహుల్, లతా ధనలక్ష్మి, శ్రీదేవి, జ్యోతి పాల్గొన్నారు.

## వైభవంగా గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో చెన్నకేశ్వర ఆలయంలో జరిగే శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం చెరుకు మహేందర్ రెడ్డి పద్మజ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే గోదాదేవి కల్యాణం వేదపండితులు కృష్ణమాచారి, ఉపేందర్‌ల మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత కన్నుల పండుగ జరిగింది. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమ పూజ లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెట్టుకు పునర్జీవనం పోశారు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లద్నాపూర్ గ్రామంను స్వాధీనం చేసుకుంది. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో నిమ్మ కాయ చెట్టు (యాసిడ్ నీమ్) చెట్టును అధికారులు గుర్తించారు. దీనిని కూకటి వేళ్ళతో పెకిలించారు. తిరిగి సెంటినరీ కాలనీ లోని ఎస్ & పీసీ సెక్యురిటి ఆఫీస్ ఆవరణలో ఏరియా సెక్యురి ఆఫీసర్ ప్రోద్భలంతో రిలోకేషన్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్.ఓ. టూ.జీఎం గుంజపడుగు రఘుపతి, ఏరియా సెక్యురిటి ఆఫీసర్ అబ్దుల్ శబిరుద్దిన్, యూనియన్ నాయకులు,ఇతర సెక్యురిటి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మంథనిలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య మంథని**

సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఆదివారం నుండి మంథనిలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు మారుపాక నటరాజ్, తేజ పటేల్, మారుపాక పవన్, ఇఫ్తాకర్, లకాన్, రితేష్, బానేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని ప్రథమ బహుమతి 30,000, ద్వితీయ బహుమతి 15,000, క్రికెట్ జట్టుకు ఎంట్రీ ఫీజు 1,500 ఉంటుందని వారు తెలిపారు. ఆసక్తి గలవారు 9441603990, 7337563437 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

## గ్రామంలో చేతి బోరు మరమ్మత్తు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ సమీపంలో గల చేతి బోరు పంపును శనివారం మరమ్మతులు చేయించారు. చెడిపోయిన విషయాన్ని గ్రామస్తులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ దృష్టికి తీసుకుపోగా తక్షణమే స్పందించిన ఆయన మెకానిక్‌ని పిలిపించి మరమ్మత్తు చేయించాడు. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల సంజీవ్, రంగం సతీష్, అంకతి కుమార్, నాంపల్లి శ్రీనివాస్, ఊదరి గంగరాజు, ఊదరి రాయమల్లు, చిటికెల కుమార్ లు పాల్గొన్నారు.

## టిఫిన్ చేశారు...క్యాంటీన్‌ను పరిశీలించారు

**- బెల్లంపల్లి జీఎం మునిగంటి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



బెల్లంపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధన మాత్రమే కాకుండా ఉద్యోగులు, సమీప గ్రామాల ప్రజల సంక్షేమంపై జీఎం మునిగంటి శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. శనివారం ఖైరిగుర ఉపరితల గని వద్ద క్యాంటీన్ ను సందర్శించారు. ఇటీవలే చేసిన మరమ్మతు పనులు చూశారు. ఉద్యోగులకు నిత్యం అందిస్తున్న అల్పాహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఎల్లవేళలా నాణ్యమైన అల్పాహారం మరియు బోజనాన్ని అందించాలన్నారు. క్యాంటీన్ పరిసరాలను శుబ్రంగా ఉంచడాన్ని చూసి ఉద్యోగులను అభినందించారు. క్యాంటీన్ వద్ద మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సంవత్సరం బెల్లంపల్లి ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను రక్షణతో సాధించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకుడు బయ్య మొగిలి, ఎస్.ఓ.టూ.జీఎం కే.రాజ మల్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ మత్స్యగిరి నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సివిల్ ఎస్.ఈ మదీనా బాషా, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, ఇంచార్జి మేనేజర్ అనుగ్రహ్ నారాయణ్, డివై పీఎం వేణు, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకుడు మారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ

## - గోదావరిఖని పట్టణాన్ని మహానగరంగా తీర్చిదిద్దేందుకు కృషి
## - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలోని ప్రధాన చౌరస్తా సమీపంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శనివారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఏరియాగా పేరు గడించిన రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి కేంద్రబిందువైన గోదావరిఖని పట్టణాన్ని మహానగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాది కాలం నుంచే అభివృద్దే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రధాన చౌరస్తా సమీపంలో నూతన షాపింగ్ మాల్‌ను సుమారు రూ.15 కోట్ల వ్యయంతో సుమారు 344 రూములను సింగరేణి నిధులతో



నిర్మించడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ఇట్టి కాంప్లెక్స్ ద్వారా గోదావరిఖని పట్టణానికి కొత్త కళ వస్తుందని, నగర అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా 500 మెగావాట్ల సామర్థ్యం గల హైడ్రో పవర్ ప్లాంట్, సోలార్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటు చేయబోతున్నామని, దీంతో మేడిపల్లి గ్రామానికి పూర్వ వైభవం ప్రభుత్వ ఉన్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్ ఠాకూర్, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఏసిపి మడత రమేష్, సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ఫ్లోర్ లీడర్ మహంకాళీ స్వామీ, కార్పొరేటర్లు కొలిపాక సుజాత, పెద్దేల్లి తేజశ్వని ప్రకాష్, దుబాసి లలిత, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు డి.వి.రావు, ఆంజనేయ ప్రసాద్, వర ప్రసాద్, అంజనేయులు, హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# సన్ షైన్ స్కూల్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ స్కూల్‌లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరేల్లి సుజాత రమేష్ తో పాటు కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కరెస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ సూర్య భగవానుడు రాశి మారడాన్ని సంక్రమణం అంటారని కానీ ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి సూర్యుడు సంచరించేటప్పుడు జరుపుకునే పెద్ద పండుగే సంక్రాంతి పండుగ అన్నారు.సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యం ఇంటికి చేరుకుంటుందని కాబట్టి రైతులంతా సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకుంటారన్నారు. రైతులు ప్రకృతిని పూజించడంతో పాటు పశువులను కూడా పూజిస్తారని,నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మన తెలుగు





పండగలు, వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. అందుకనే ఇంత గొప్ప విశిష్టత గల ఈ సంక్రాంతి పండగ గురించి పిల్లలకు తెలియపరచాలనే ఉద్దేశ్యంతో మా పాఠశాలలో సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను, దానిని నిర్వహించుకునే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ, వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచే క్రమంలో ఈ రోజు ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించినట్లు తెలిపారు. అందులో విజేతలు ప్రథమ బహుమతి మౌనికకు రూ 2000, ద్వితీయ బహుమతి స్వరూపకు రూ 1500, తృతీయ బహుమతి రిషితకు రూ 1000, నాలుగవ బహుమతి సుప్రజకి రూ 500 రూపాయలు మరియు ఐదుగురికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించగా అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ విద్యార్థులంతా సంప్రదాయ వేషధారణలో విచ్చేసి కార్యక్రమాన్ని ఆనందమయం చేశారు. చిన్నారులకు భోగి పళ్ళు పోసి మాతృమూర్తులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిహారిక,మమత, చిత్ర, జెస్సి,నరేష్,శ్రీలక్షిత,లతా సుప్రియ నిహారిక, లీల, సుష్మిత, విద్యార్థినీ, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

**- సంక్రాంతి సంబరాలలో మున్సిపల్ చైర్ పర్సన్**

**సూర్య మంథని రూరల్**

మంథనిలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా



పాఠశాల ఆవరణలో భోగి మంటలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా సంక్రాంతి పొంగలిని తయారుచేసి హాజరైన అందరికీ పంచడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండగ ప్రత్యేకతలు వివరించారు.ఇది ఋతువులు మారడం వల్లవచ్చే పండుగని, మన తెలంగాణ ప్రాంతంలో పెద్ద పండగ ని రైతులు ఆనందంగా జరుపుకునే పండుగని వివరించారు.పాఠశాల ఆవరణలో పోషకులకు మరియు విద్యార్థులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయగా పోషకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి కోమలత, శ్రావణి 3016లు,ద్వితీయ బహుమతి రమాదేవి,శ్వేత 2016 రూపాయలు తృతీయ బహుమతి భాగ్యలక్ష్మి,మౌనిక లు 1016 నగదు బహుమతులను విద్యార్థులకు బహుమతులను చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య మరియు కౌన్సిలర్ వి. కే రవి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సంక్రాంతి పండుగ విశిష్టత వివరిస్తూ పోషకులకు మరియు విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వికే రవి, పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని రెడ్డి,కంది బాల మణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.3 లక్షల ఎల్.ఓ.సీ మంజూర్ చేయించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటి & పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన కందుల ఓదెలు కు రూ 3 లక్షల ఎల్.ఓ.సీ మంజూర్ చేయించారు. గుండారం గ్రామానికి చెందిన కందుల ఓదెలు కు గుండె సర్జరీ వైద్య చికిత్సకు సంబంధించిన చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు. వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ.3 లక్షల మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంద చేసారు. రూ.3 లక్షలు మంజూరు చేయించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అడ్రియాల గనిలో క్యాలెండర్‌ల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిలో సింగరేణి క్యాలెండర్‌లను డీజీఎం కొడెం.జనార్ధన్ శనివారం పంపిణీ చేసారు. సింగరేణిలో 2025 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌లో సంస్థకు సంబంధించిన అన్ని వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. సీ&ఎండీ నునవత్ బలరాం, డైరెక్టర్‌లు జీ. వెంకటేశ్వర్ రెడ్డి, డీ. సత్యనారాయణ రావులు ప్రత్యేక చొరవతో ఈ క్యాలెండర్ ప్రింటింగ్ చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ లట్టి రవిచంద్ర, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీలు ఇప్ప గంగాధర్, మందల కొమురయ్యలు పాల్గొన్నారు.

## వలస కార్మికులకు దుప్పట్ల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ ప్రాంతంలో నివాసం ఉంటున్న వలస కార్మికులకు కార్మిక నాయకుడు చిలువేరు స్వామి తమ సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టకూటి కోసం వేరే జిల్లాల నుండి వలస వచ్చిన కార్మికులు సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి కాంట్రాక్టర్ల వద్ద, తాపీ మేస్త్రి ల వద్ద దినసరి కూలీలుగా పనిచేస్తున్నారన్నారు. చిన్న చిన్న కుటీరాలు ఏర్పాటు చేసుకుని వాటిలో జీవనం సాగిస్తూ ఎండ, వాన,చలికి, ఇబ్బంది పడుతూ ఉండటం వలన నా వంతు సహాయంగా కొంతమందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇలా చాలామంది కనీస సౌకర్యాలు లేక వలస కార్మికులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-2 లో విశ్రాంతి భవనం కోసం వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 మైన్ నందు విశ్రాంతి భవనం నిర్మించాలని కోరుతూ శనివారం ఆపరేటర్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకటరమణ మేనేజర్ కెవి రామారావు సంక్షేమ అధికారి బండ మురళిలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. విశ్రాంతి భవనం సరిగా లేక ఆపరేటర్లు, కార్మికులు ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న యజమాన్యం ఈ చిన్న విషయం పై దృష్టి సారించాలని వారు కోరారు. కార్మికులందరూ కలిసి వినతి పత్రం అందించారు.

## నేడు లైన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్

**సూర్య, సెంటినరీ కాలనీ**

లయన్ రీజినల్ చైర్మన్ వెల్పూరి సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం(నేడు) ఆదివారం పెద్దపల్లి ప్రాంతంలోని రంగాపూర్‌లోని రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్, ఉదయం 9గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరికాలనీ అధ్యక్షుడు లయన్ మొలుమూరు శ్రీనివాస్, కార్యదర్శి లయన్ అబ్బు కేశవరెడ్డి, డైరెక్టర్ లయన్ గంట వెంకట రమణారెడ్డిలు తెలిపారు. కావున లైన్స్ క్లబ్ సభ్యులు పండగలాగా జరిగే రీజనల్ మీట్ కార్యక్రమానికి తమ యొక్క కుటుంబ సభ్యులతో తప్పనిసరిగా ఇట్టి కార్యక్రమానికి హాజరు కాగలరని మనస్పూర్తిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆశయలను కొనసాగించడానికి స్పూర్తిని నింపుతూ వీటితోపాటు ఆటపాట, వినోద కార్యక్రమాలు, టిఫిన్, భోజనం ఇంకా ఎన్నో విన్నుత కార్యక్రమాలతో కనుల విందుగా మీ కుటుంబ సభ్యులకు మర్చిపోలేని ఒక మంచి అనుభూతిని పండుగ రోజున పొందుతారు. కాబట్టి దయచేసి తప్పనిసరిగా కుటుంబ సభ్యులతో హాజరు కాగలరు.

## పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య, గంగాధర**

గంగాధర మండలంలోని పాఠశాలలో ముందస్తు సంక్రాతి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక వివేకానంద, మధురానగర్‌లోని సురభి కాన్వెంట్, విన్నర్స్ ఎడ్జ్, గర్శకుర్తి గ్రామంలోని సరస్వతి విద్యాలయం విద్యార్థులు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, చిన్నారులు హరిదాసు వేషధారణలతో, అనంతరం భోగి మంటలు వేసి నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. రకరకాల పూలతో, గొబ్బెమ్మలతో, పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. తదుపరి భోగి మంటలు వేయడం చేశారు. రంగవల్లుల్లో గెలుపొందిన విద్యార్థినిలకు





బహుమతులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్స్ పి లక్ష్మారెడ్డి, అనంత రెడ్డి వీరేశం, డైరెక్టర్ వీర నర్సయ్య, టి మల్లయ్య,ఏం రాజశేఖర్మాధవిలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 21 మండలాలకు
# కొత్త అధ్యక్షులు, డిస్టిక్ కౌన్సిల్ మెంబర్‌లను ప్రకటించిన బిజెపి

- బిజెపి మరింత బలోపేతం చేసే దిశలో నూతన మండల అధ్యక్షుల ఎంపిక
- సామాజిక సమీకరణలు, అందరి అభిప్రాయాల సేకరణ, ఆమోదంతోనే నూతన మండల అధ్యక్షుల నియామకం
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ జిల్లా పార్టీ 21 మండలాలకు శనివారం రోజున కొత్త అధ్యక్షులు, డిస్టిక్ కౌన్సిల్ మెంబర్లను నియమించింది. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ముఖ్య సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, జిల్లా ఎన్నికల పరిశీలకులు సంకినేని వెంకటేశ్వరరావు కొత్త మండల అధ్యక్షులు, డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానంగా మండల అధ్యక్షుల నియామకం విషయంలో అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ముందుగా బూత్ కమిటీ, క్రియాశీలక సభ్యులు, మండల సీనియర్ నాయకుల అభిప్రాయాలు, జిల్లాకు చెందిన ముగ్గురు సీనియర్ నేతలతో త్రిసభ్య కమిటీని ఏర్పాటుచేసి, కోర్ కమిటీ నిర్ణయం, రాష్ట్ర పార్టీ సూచన మేరకు కొత్త అధ్యక్షుల ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా కొత్త అధ్యక్షుల నియామకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పార్టీ పదవులు రాని వాళ్ళు ఎవరు నారాజ్ కావద్దని, కమిటెడ్



తో పనిచేసే వారికి పార్టీలో పుష్కలమైన అవకాశాలు ఉంటాయన్నారు. పార్టీ ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకునే దిశలో నిరంతరం పనిచేయాలని, ముఖ్యంగాపార్టీ బలోపేతం కోసం తగిన కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కొత్త మండల అధ్యక్షులు, మండల కమిటీ, మోర్చాల నిర్మాణాన్ని పూర్తిచేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మేకల ప్రభాకర్ యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ,జిల్లా ఎన్నికల ఇంచార్జ్ గుర్రాల వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, జిల్లా కార్యదర్శి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

**- బిజెపి మండల కొత్త అధ్యక్షులు వీళ్లే**

కరీంనగర్ రూరల్-మాడిశెట్టి సంతోష్, కొత్తపల్లి జోన్ ముతూనూరి హరీష్, కొత్తపల్లి రూరల్-కుంట తిరుపతి, కరీంనగర్ సౌత్ జోన్ - బండారు గాయత్రి, మానకొండూరు-కంది రాజిరెడ్డి, శంకరపట్నం-ఏనుగుల అనిల్, బెజ్జంకి-కొలిపాక రాజు, ఇల్లంతకుంట-భూమల అనిల్, గన్నేరువరం-తిప్పర్తి నికేష్, హుజురాబాద్ టౌన్ -తూర్పాటి రాజు, జమ్మికుంట టౌన్ -కోలకాని రాజు (రవి ప్రసాద్), ఇల్లందకుంట-బైరెడ్డి రమణారెడ్డి, వీణవంక -బత్తిని నరేష్ గౌడ్, కమలాపూర్ - ర్యాకం శ్రీనివాస్, చొప్పదండి టౌన్-చిల్ల శ్రవణ్ కుమార్, చొప్పదండి రూరల్-మొగిలి మహేష్, రామడుగు-మోడీ రవీందర్, గంగాధర-పంజాల ప్రశాంత్ గౌడ్, బోయినపల్లి-ఈదపల్లి పరుశురాం, మల్యాల - గాజుల మల్లేశం, కొడిమ్యాల -బండ నరసింహారెడ్డి లతోపాటు డిస్టిక్ కౌన్సిల్ మెంబర్లుగా పండి శ్రీనివాస్ యాదవ్, చంద్రశేఖర్ వేముల, వేముల అనిల్ కుమార్, అడిచర్ల రాజు, అప్పాని తిరుపతి, దాసరపు నరేందర్, బుర్ర మల్లేశం, బత్తిని సాయి గౌడ్, అరికంతాపు అంజిరెడ్డి, రావుల వేణు, దొంతుల రాజకుమార్, గుత్తికొండ రాంబాబు, దాసరి భాస్కర్, బండారి సుధాకర్, గుండేటి శివకుమార్, గొల్ల గట్టయ్య, ఉప్పు శ్రీనివాస్, సదాల భాస్కర్, ఊదరి నరసింహాచారి, సంగాని రవి, చల్ల శ్రీనివాస్ రెడ్డిలు నియమితులయ్యారు.

## జాతీయ స్థాయి ఇన్స్పైర్ మనక్ అవార్డు సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన పారమిత విద్యార్థి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక కొత్తపల్లి మండలం, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.చెగువీర ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో అతిట్టమ ప్రతిభ కనబరిచి నేషనల్ ఇన్స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. గోపీకృష్ణ తెలిపారు. చేగువీర తన గైడ్ లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో 2024 జనవరి 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని పోలేపల్లిలోని యస్. వి. కె. యం. ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో "సోలార్ పవర్ మల్టీ గ్రెయిన్ సెపరేటర్" అనే తన ఆవిష్కరణను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం 300 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొనగా జాతీయ ప్రదర్శనలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులు



ఎంపికవగా వారిలో చేగువీర ఒక్కరు. రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, యన్.సి.ఇ.ఆర్.టి, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, యస్.సి.ఇ.ఆర్.టి, తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ సహకారంతో నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్చర్ల ఎమ్మెల్యే జె. అనిరుధ్, జిల్లా కలెక్టర్ విజేంద్ర బోయి, యస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ రమేష్ లాంటి ప్రముఖుల చేతుల మీదుగా చేగువీరన సర్టిఫికెట్, మెమెంటో అందుకున్నారు. ఇన్‌స్పైర్ అవార్డు మనక్ జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌ను సెప్టెంబర్ 2025 నెలలో న్యూఢిల్లీలో భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తుంది. చేగువీర కెవిఆర్ఎస్ సొసైటీ నుండి స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు -24, తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ నుండి ఇంటింటా ఇన్నోవేటర్ అవార్డును కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని చేగువీర, అతని గైడ్ లలిత్ మోహన్ సాహు ని పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, కోఆర్డినేటర్లు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## కరీంనగర్ కవులకు అలిశెట్టి రాష్ట్ర స్థాయి పురస్కారాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చిట్టి కవితల అక్షర అగ్నికీలకం ప్రభాకర్ జయంతి సందర్భంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ జగిత్యాల వారు అలిశెట్టి పురస్కారాలను



ప్రధానం కరీంనగర్ జిల్లాకు చెందిన కల్వకుంట్ల చంద్రశే ఖర్ రావు, తెల్ల మురళి మధు, పొన్నం రవిచంద్రలకు అవార్డులు ప్రధానం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీగా పక్షాలు అడ్డువాల జ్యోతి ఈ అవార్డులను ప్రదానం చేస్తూ అవార్డు గ్రహీతలను అభినందించారు. కరీంనగర్ జిల్లా కవులకు అవార్డు రావడం పట్ల పలు సాహితీ సాంస్కృతిక సంస్థలు అవార్డు గ్రహీత అభినంది కరీంనగర్ అకాడమీ అధ్యక్షుడు జి కృపాదానం, నట సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు రోడ్డ యాదగిరి, మాడిశెట్టి గోపాల్, గాయకులు కాసు మహేంద్రరాజు, సల్వాజి ప్రవీణ్ అభినందిస్తూ హర్షం వ్యక్తపరిచారు.

## నరేంద్రలో ముందస్తు సంక్రాతి సంబరాలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం లక్ష్మిదేవిపల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయంలో రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, చిన్నారులు హరిదాసు వేషధారణలతో, అనంతరం భోగి



మంటలు వేసి నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలు జరిగాయి. శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీలు రకరకాల పూలతో, గొబ్బెమ్మలతో, పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. తదుపరి భోగి మంటలు వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, రాజేశం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది భద్రత పరికరాలు అందజేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నిరంతరం అహర్నిశలు విద్యుత్ సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది భద్రత దృష్ట్యా సీఎండీ వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా



పర్యవేక్షక ఇంజనీర్ మేక రమేష్ బాబు, సేఫ్టీ ఆఫీసర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి విద్యుత్ కార్మికులకు అధునాతనమైన భద్రత పరికారాలైన ఎర్థ్ రాడ్స్, సబ్ స్టేషన్ టూల్ కిట్స్, ట్రీ కట్టింగ్ మెషీన్స్, టెలీస్కోపిక్ లాడర్స్, సేఫ్టీ బెల్ట్స్, సేఫ్టీ జాకెట్స్, దాని యొక్క పని విధానాన్ని నిపుణుల సమక్షంలో విద్యుత్ కార్మికులకు అవగాహన కల్పించడం జరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ మరమత్తులు, లైన్ మెయింటెనెన్సులో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, అదే విధంగా విద్యుత్ అంతరాయం ఉన్న ప్రదేశాలను సకాలంలో చేరుకోవడానికి ఎమర్జెన్సీ వెహికల్‌ని సబ్ డివిజన్‌కి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ రాజం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ టౌన్ -2 సబ్ డివిజన్, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు, క్షేత్రస్థాయి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం పట్ల విద్యుత్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి



సంబరాలను వేడుకగా నిర్వహించు కోవడం జరిగింది. ఈ వేడుకలలో పాఠశాల కార్యదర్శి ఇంజినీర్ కోల అన్నారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తరాల వారికి మన సాంప్రదాయాలు కట్టుబాట్లు పండుగలు గుర్తు ఉండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులతో కలిసి భోగి మంటలు, గాలి పటాలు ఎగరవేసి, సంక్రాంతి విశిష్టతలను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## అచీవర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్.పల్లవి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం జరిగిన సంస్కృతిక కార్యక్రమంలో, విద్యార్థినీ విద్యార్థులు సంక్రాంతి పాటలతో నృత్యం చేసారు, గాలి పటాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల సాంప్రదాయ దుస్తులు, హరిదాసు వేషాలు పలు వురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ సి.హెచ్.పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు



అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిజెపి పట్టణ అధ్యక్షునిగా కొలకాని రాజు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణ బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా కొలకాని రాజుని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నియమించారు. ఈ సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కొలకాని రాజు



మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి, జమ్మికుంట బూత్ అధ్యక్షులందరికీ, సినియర్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఏ కార్యక్రమమిచ్చినా చిత్తశుద్ధితో పని చేస్తానని పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై

# విచక్షణ కోల్పోయి చౌకబారు విమర్శలు చేస్తున్న బండి సంజయ్

**- లక్షల కోట్ల బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో బిజెపి వాటా ఎంత?**

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కూట్లో రాయితీయనోడు, ఏట్లో రాయి తీస్తా అన్నట్టు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీరు ఉందని, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసమే ఆయన నిత్యం ఊబలాట పడుతూ, సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విచక్షణ కోల్పోయి చౌకబారు విమర్శలు చేస్తున్నారని,బండి సంజయ్ కుమార్ మాటలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని సుడా చైర్మన్ విమర్శించారు. నగరంలోని సుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఇప్పటితో మూడుసార్లు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిపై చిత్తశుద్ధితో విచారణ జరిపి ఉంటే నేడు రాష్ట్రం లక్షల కోట్ల అప్పులతో దివాలా తీసి ఉండేది కాదని దుయ్యబట్టారు. నాడు పిసిసి అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎం లా మారిందని, కేంద్రం పరిధిలోని అనుమతులు ప్రాజెక్టులకు ఏవిధంగా వస్తున్నాయని ప్రశ్నిస్తే, కనీసం చీమ కుట్టినట్లుగా



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి స్పందించలేదని, చిన్న లొట్ట పీస్ కేసును కూడా కేసీఆర్ పై పెట్టలేదని ఆరోపించారు. ఇటువంటి చరిత్ర గల బిజెపి నేతలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా, ప్రజా పాలనతో ముందుకెళ్తుంటే, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిని బయటికి తీసి, చిత్తశుద్ధితో ఫార్ములా వన్ ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ పై చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలను, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ బాధ్యతగా అడ్డుకొని ఉంటే, నేడు తెలంగాణ లక్ష కోట్ల సంపాదన దుర్వినియోగం కాకుండా ఉండేదన్నారు. నాడు బిజెపి తీసుకొచ్చిన ఎన్నో ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్లో మద్దతు పలికారు కాబట్టే, బీఆర్ఎస్, బిజెపి చీకటి బంధం బయట పడిందని, అందుకే బీఆర్ఎస్ ను, బిజెపి నేటికి ముట్టుకోలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉండి ఏం ఉద్ధరించారు చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం ఒక్క రూపాయి నిదులైనా, కేంద్రం నుండి తెచ్చి కరీంనగర్ అభివృద్ధిలో భాగస్వామి అయ్యారా అని ప్రశ్నించారు. ఇకనైనా తమ పార్టీ అగ్ర నేతలైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీపై అర్ధరహిత విమర్శలు చేస్తే సహించేది లేదని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,ఆర్ష మల్లేశం,ఆకుల నర్సయ్య,షబానా మహమ్మద్,ఊరడి లత, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,జీడి రమేష్,దన్న సింగ్,మాసుం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌ను ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తాను

**- ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌ను ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానని కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారంలో అన్నారు. ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై అవగాహన ఉన్న తాను ఒక వైపు పట్టబదులను కలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రచారంలో నరేందర్ రెడ్డి అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు. శనివారం స్థానిక మార్క్ ఫెడ్ మైదానంలో వాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలన్నీ కనుమరుగు అయిపోయే ప్రమాదం ఉందని యువత బయట దేశాలకు వలస వెళ్తున్నారని.. నిరుద్యోగ యువతను రూపుమాపేందుకు తన



వద్ద ప్రత్యేక కార్యాచరణ ఉందని తను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తానని వెల్లడించారు. గత 30 యేండ్లలో చాలా మందికి విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందజేయడం జరిగిందని వెల్లడించారు. తమ విద్య సంస్థ లలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు మంచి మంచి హెూదాలో స్థిరపడి ఉన్నారని ఉమ్మడినాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడికెళ్లిన చాలామంది విద్యార్థులు మేము మీ విద్య సంస్థలలో చదువుకున్నామని మీరు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని తెలిసింది సార్. మీకు సేవ చేసుకునే అవకాశం మాకు వచ్చిందని గర్వంగా తెలియజేస్తున్నారని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు. బీఈడీ, బీఈడీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 450 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తనని వెల్లడించారు. ప్రెసిడెంట్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, సెక్రటరీ గిరిధర్, శ్రీధర్ చారీ, మహేష్, అవుదరి శ్రీనివాస్, బీర్ల రాజు, వంగ హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న

**- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ - నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, వారి జీవితం అందరికీ ఆదర్శమని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను శనివారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజల చేశారు. అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సాధించడం కోసం అనేకమంది



మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీరోచిత పోరాటం చేశారని, ఆ మహనీయులలో వడ్డే ఓబన్న తొలితరం స్వాతంత్ర సమర యోధుడని, 1857 లో జరిగిన సిపాయిల పోరాట కంటే ముందస్తుగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరించుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి విలువలు మనకు తెలుస్తాయని వివరించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీ వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని గుర్తు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ పన్నుల విధానానికి వ్యతిరేకంగా ఆయన విరోచిత పోరాటం చేశారని అన్నారు. అంతకుముందు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జాతో పాటు అధికారులు కూడా నివాళులర్పించారు.సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజ మనోహర్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డి.పి.ఆర్.ఓ.,వి.శ్రీధర్, వడ్డెర కుల సంఘం నాయకులు, ఇతర బి.సి. సంఘ నాయకులు, వడ్డెర కులస్తులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్‌లో మిషన్ భగీరథ నీళ్లకు బ్రేక్

**- ఫ్లెక్సీ బోర్డుల ఏర్పాటుతో పగిలిన పైఫ్ లైన్**

**- మరమ్మత్తుల నిర్వాహణలో జాప్యం**

**- నిలిచిపోయిన నీటి సరఫరా**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో ఒక పార్టీకి చెందిన కొందరు నాయకులు ఫ్లెక్సీ బోర్డుల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా తవ్విన తవ్వకాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్స్ మండల కేంద్రంలో కొన్నిచోట్ల పగుళ్లు పడ్డాయి. ఈ నేపథ్యంలో పలుచోట్ల పగులు చోటు చేసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేయకపోవడం వల్ల నీరు వృధాగా పోతుంది. ఈ క్రమంలో కమాన్ పూర్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పునరుద్ధరణ పనులు చేపట్టకపోవడంతో నీటి సరఫరాను నిలిచివేశారు. దీంతో కమాన్పూర్ మండలం నుండి పలు గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఇప్పటికే రెండు రోజులకు పైగా నీటి సరఫరా కాకపోవడంతో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన మరమ్మత్తు పనులు చేపట్టి పండుగ వేల ప్రజలకు తాగునీటి సరఫరా చేయాల్సిందిగా ప్రజలు ప్రతిపక్ష నాయకులు కోరుతున్నారు.

## శనిత్రయోదశి ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం శ్రీ భీమేశ్వర ఆలయంలో శనివారం శని త్రయోదశి పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శనీశ్వరునికి భక్తిశ్రద్ధలతో తైలాభిషేకం, నవగ్రహాలకు తైలాభిషేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఆలయాలన్నీ భక్తులతో సందడిగా మారాయి. శనీశ్వరునికి శని త్రయోదశి నేపథ్యంలో పూజలు చేయడం, తైలాభిషేకం చేయడం ద్వారా పుణ్య ఫలాలు లభిస్తాయని అర్చకులు తెలిపారు.

## వేములవాడలో విషాదం

**- ఒకే రోజు అత్త, అల్లుడి మృతి**

**సూర్య వేములవాడ**





వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్‌కు చెందిన అలువాల లక్ష్మి (82) శుక్రవారం రోజున అనారోగ్యంతో మరణించారు. దీంతో అత్త మరణవార్త విన్న అల్లుడు జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌కు చెందిన గుంటుక పర్శరాం (58) గుండెపోటుతో హఠాత్మరణం చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఒకేరోజు అత్త, అల్లుడు మరణించడంతో ఆ రెండు కుటుంబాల్లో విషాదం చోటుచేసుకుంది.

## భక్తిశ్రద్ధలతో 'కుడారై' వేడుకలు

**సూర్య హుజురాబాద్**



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పుష్యమాసం ద్వాదశి శనివారం రోజు " కుడారై " వేడుకలను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్దంగా వేద పండితులు నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయంలో, కేసీ క్యాంపులోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీధరాచార్యులు, నందకిషోరాచార్యులు శనివారం తెల్లవారు జామున ఆలయ మంటపంలో గోదా రంగనాథ స్వామి చిత్రపటాలను వేసి 108 కళాశాలతో పూజలు నిర్వహించారు. రంగనాథ స్వామిని ఆండాలు అమ్మవారు నోముకునే రోజును కూడారైగా భక్తులు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 27వ తిరుప్పావైని పఠించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టెక్స్ టైల్ పార్క్ కార్మికులు

**సూర్య తంగళ్లపల్లి**

టెక్స్ టైల్ పార్క్ గేటు ముందు నేత కార్మికులకు అభయ హస్త పథకం అందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్మికులు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ చేనేత అభయ హస్తం పథకంలో నేతన్న పొదుపు,నేతన్న భద్రత,నేతన్న భరోసా పథకాలు అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెద్ద లింగాపూర్‌లో పీహెచ్‌సిని

# ప్రారంభించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌లు

**సూర్య.ఇల్లంతకుంట**

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని (పీ హెచ్ సీ) శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. రూ. 1 కోటి 56 లక్షలతో పీ హెచ్ సీ భవనాన్ని నిర్మించగా, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలు హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి. దవాఖాన



ఆవరణ,ఇన్ పేషెంట్ గదులు,ఓపీ గదిని పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బీపీ చెక్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఏఎంసి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపిపి వూట్కూరి వెంకట రమణారెడ్డి,మండల వైద్యాధికారిణి శరణ్య,పిసిసి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపెల్లి రాఘవ రెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్,నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, తాజా మాజీ సర్పంచ్, ఎంపిటిసి లు,నాయకులు కార్యకర్తలు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శుభోదయంలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముగ్గుల ఫోటోలు నిర్వహించి ముందస్తుగా సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకున్నారు. ముగ్గుల పోటీల్లో కే పూజిత,బి సోనీ,పి హాసిని లు వేసిన డోంట్ బి అడిక్ట్ అనే అంశానికి మొదటి బహుమతి, రెండవ బహుమతి జార్జ్ లేక్ గ్రూప్ డి నిహారిక,పీ నిహారికలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలుపుతూ సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశికి ప్రవేశించడం మూలంగా సంక్రాంతి పండుగ జరుపుకోవడం జరుగుతుందని, దక్షిణాయన నుంచి ఉత్తరాయణంకు సూర్యుడు ప్రవేశించడం మూలంగా చలి తీవ్రత ఆ రోజున ఎక్కువగా ఉంటుందని అందుచేత అది నుండి భోగి మంటలు కాల్చడం



జరుగుతుందని,ఈ భోగి మంటలో పాత వస్తు కర్రలు కాల్చడం జరుగుతుందని,భోగి మంటల లో పాత వస్తువు కర్రలు కాల్చడం అనగా పాత ఆలోచనలకు స్వస్తి చెప్పి కొత్త ఆలోచనలను స్వీకరించాలని పట్టుదలతో చెప్పేదే భోగి మంటలు,ఇంటి ముందు ముగ్గులు వేయడం,ఆవుపేడతో బొడ్డెమ్మలు, రేగి పండ్లు, నవధాన్యాలను ఇంటి ముందు కడప పైన ఉంచడం జరుగుతుందని,ఇంటిలోపటికి క్రిమి కీటకాలు రాకుండా సంరక్షణ చేయడం జరుగుతున్న ఉద్దేశంతో అలా చేస్తారని, హరిదాసులు, గంగిరెద్దుల వాళ్లు ఇలా ముందుకు వచ్చి దానం చేయమని అడగడం జరుగుతుందని,రెండవ రోజు మకర సంక్రాంతి రోజున పిండితో చేసిన వంటలు చేసుకుంటారని,అవి శరీర ఉష్ణోగ్రతను తట్టుకునే విధంగా ఉంటాయని,మూడవరోజు కనుమ పండుగ నాడు పశువులకు నూనె రాసి స్నానం చేయించి,వాటి కొమ్ములకు నూనె రాసి కడుపులోకి నూనె తాగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి, లతా రెడ్డి, ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ, కవిత, కీర్తన, వాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి చందుర్తి మండల అధ్యక్షులుగా విజేందర్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా మొకిలే విజేందర్ ఎన్నికయ్యారు.మండల బిజెపి పార్టీ అధ్యక్ష పదవికి ఆరుగురు దరఖాస్తు చేసుకోగా మండలంలోని ఎన్గల్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మోకిలా విజేందర్‌కు అధ్యక్ష పదవి దక్కింది, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ నూతన అధ్యక్షులు విజయేందర్ ను పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు విజయేందర్ మాట్లాడుతూ చందుర్తి మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు, తన నియమకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా నాయకులు నాయకులు కుమ్మరి శంకర్, రేగుల మల్లికార్జున్, బాలరాజ్, కొలె కిష్ట స్వామి,మార్త సత్తయ్య,చంటి మహేష్,సిరికొండ శ్రీనివాస్, రాకేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంకు రాజయ్య జ్ఞాపకార్థం టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆధునిక సంఘ సంస్కర్త, విద్యావేత్త మంకు రాజయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు.సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంకు రాజయ్య జ్ఞాపకార్థం టిపిఎల్ 4 క్రికెట్ టోర్నమెంటును పర్శ హన్మాండ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ సిరిసిల్లా జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఘనత మంకు రాజయ్యదన్నారు.స్వర్గీయ మంకు రాజయ్య, స్వర్గీయ చిన్నారీ మైదంశెట్టి నక్షత్ర హాసినీల జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ ను నిర్వహించడం అభినందనీయం అన్నారు.మంకు రాజయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ స్టాలిన్,శర్మన్ నాయక్,భాస్కర్,నవీన్,రవీందర్, మల్లికార్జున్, రవి,క్రిష్ణ, తిరుపతి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా కుడారై ఉత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ధనుర్మాసోత్సవంలో భాగంగా సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కుడారై ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీశాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శనివారం కుడారై ఉత్సవాన్ని వైభవంగా వేదమూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో నిర్వహించారు.ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో స్వామివారికి 27వ పాశురం సమర్పించారు.ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు గోదాదేవి వ్రతం ఆచరించి 30 పాశురాళ్లను ఆ వైకుంఠ వాసునికి సమర్పిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.ఇందులో భాగంగా గోదాదేవి శ్రీ శ్రీనివాసుని సమక్షంలో పాలతో తయారుచేసిన పాయసాన్ని స్వామివారికి సమర్పించారు. ప్రతిఏటా సిరిసిల్ల పట్టణానికి చెందిన కోడం సత్యనారాయణ కుమారులు కోడం అరవింద్, అనిల్,అమర్నాథ్‌లు ఇట్టి కుడారే ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.భక్తులు భారీగా తరలివచ్చి ఇట్టి కుడారే ఉత్సవంలో పాయసాన్ని స్వీకరించి ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు.

## బిజెపి కోనరావుపేట మండల అధ్యక్షుడిగా బాలాజీ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల బిజెపి అధ్యక్షునిగా ధర్మారం గ్రామానికి చెందిన మిరియాల్కర్ బాలాజీ నియామకమయ్యారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన బాలాజీని రాష్ట్ర నాయకత్వం గుర్తించి నూతన మండల అధ్యక్షునిగా నియమించడంపై పార్టీ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షునిగా నియమించడంపై రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో గ్రామాల్లో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు సీనియర్ నాయకులతో కలిసి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ, కుమ్మరి శంకర్ లతో పాటు పలువురు సీనియర్ నాయకులు పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య బోయినపల్లి**

మండల పవర్ లూమ్స్ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.పవర్ లూమ్ సంఘం అధ్యక్షులు దూస జనార్దన్ మాటడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని చేనేత జౌళి కార్మికుల కోసం 168 కోట్లతో చేనేత అభయ హస్తం పథకం ప్రారంభించి పవర్ లూం కార్మికుల అభివృద్ధి కృషి చేయడం సంతోషకరమని తెలిపారు.రాష్ట్రంలో పవర్ లూమ్ కార్మికులకులకు 5 లక్షల ఇన్స్యూరెన్స్,భరోసా 18 వేలు ఇవ్వటం, త్రిఫ్ట్ పథకం గత ప్రభుత్వం 36 నెలలు ఉండేది అని,ఇప్పుడు 24 నెలలు చేయడం గొప్ప విషయం అని, చాలా సంతోషం అని ముఖ్యమంత్రికి,రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి అభినందనలు తెలిపారు.భవిష్యత్‌లో ఇదే విధంగా పవర్ లూమ్స్ సంక్షేమం కోసం పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేశ్,నేతలు సంబలచ్చయ్య, లక్ష్మారెడ్డి. మహేష్, హుస్సేన్ ,సంఘం నాయకులు దుస జనార్దన్, ఉపాధ్యక్షులు శ్రీపతి దేవయ్య,కార్యదర్శి బిళ్ళ రమేష్,కోశాధికారి శ్రీపతి రవీందర్,డైరక్టర్‌లు మ్యాన రమేష్ ,శ్రీపతి జనార్దన్, బీమనతుని శ్రీనివాస్, దేవసని శ్రీనివాస్,కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పవర్ లూమ్,చేనేత కార్మికులను ఆదుకునే దిశగా మూడు పథకాలను ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేక నిర్వహించారు.రాష్ట్ర సర్కార్ నేత పరిశ్రమను ఆదుకునే దిశగా మూడు పథకాలకు శ్రీకారం చుట్టగా దీనిని హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక నేతన్న విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ మూడు ద్వారా చేనేత కార్మికులను,పవర్ లూమ్ కార్మికులను దాని అనుబంధ కార్మికులను ఆదుకునే దిశగా చేనేత పొదుపు,చేనేత భరోసా, చేనేత భద్రత వంటి పథకాలను ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు.రాష్ట్రంలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాడని అన్నారు.చితికి పోతున్న నేత పరిశ్రమ వర్గాలకు ఈ పథకాలు ఎంతో ఊరటను కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రేవంత్ రెడ్డి చేసి నిరూపిస్తున్నాడని వారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ అధ్యక్షుడు గోనె ఎల్లప్ప,మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత,చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి,మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బొప్ప దేవయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,గడ్డం నరసయ్య,ఆడేపు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ

**- జిల్లాలోనే గూడెంలో మొదటి విగ్రహం**

**- ఆదర్శంగా నిలుస్తున్న గూడెం వడ్డెర సంఘం**

**సూర్య ముస్తాబాద్**



స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతి వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా మండలంలోని గూడెం గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఓబన్న విగ్రహావిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియజకవర్గ ఇంఛార్జి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.విగ్రహావిష్కరణ అనంతరం ఓబన్నా విగ్రహానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి గొప్ప వ్యక్తి విగ్రహం జిల్లాలోనే గూడెం గ్రామంలో నెలకొల్పడం గొప్ప విషయం అన్నాడు. బ్రిటిష్ వలస పాలకుల ఆగడాలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని తెలిపారు. ఆయన చరిత్ర చిరస్మరణీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు చక్రధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి కనుకయ్య సుర కొమురయ్య, రాజలింగం,రమేష్,కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# అవిశ్రాంతంగా శ్రమించినప్పుడే గమ్యాన్ని చేరగలం

**- ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, పౌరుషం కలిగిన యువత దేశానికి కావాలి**
**- పాశ్చాత్య నాగరికతవైపు ఆకర్షితులైతే ఆధ్యాత్మిక పునాదిపై నిర్మించిన మన జాతీయ సౌధం కూలిపోతుంది**
**- స్వామి వివేకానంద**

**సూర్య జూలపల్లి**

స్వామి వివేకానంద 1863 జనవరి 12న కలకత్తాలో జన్మించారు. ఆయన చిన్ననాటి పేరు నరేంద్రనాథ్ దత్. అతని జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను పశ్చిమాన ఉదయింపజేసిన జ్ఞానజ్యోతి వివేకానందుడు. తన మాతృభూమి మహోన్నతిని లోకానికి చాటిచెప్పిన ధీరుడు ఆయన. 'మేలుకో!' అని భారత యువతను వెన్నుతట్టిన గంభీర స్వరం ఆయనది. ఆ మాటలు.. నేటికీ స్ఫూర్తిని ఇస్తూనే ఉంటాయి. వివేకవాణిలో మమేకమైతే ప్రతి మనిషికీ తన కర్తవ్యం బోధపడుతుంది. చిరు సమస్యలకూ వికలమయ్యే మనసుకు పెను సవాళ్లను సైతం ఎదుర్కొనే శక్తి వస్తుంది. యోధులారా! మీరు ఉత్కృష్టమైన ఫలితాన్ని సాధించడానికి జన్మించారని మరచిపోవద్దు. లక్ష్యాన్ని చేరే మార్గంలో వినిపించే చిన్నచిన్న అరుపులకు భీతి చెందొద్దు. పెద్దపెద్ద ఉరుములను కూడా లెక్క భయపడవద్దు. ధైర్యంగా నిలబడి కృషి చేయండి' ఇది వివేకానందుడి బోధన. ఇందులోని ప్రతి అక్షరం విల్లు వదిలి దూసుకుపోయే శరం లాంటిదే. మిన్ను విరిగినా లక్ష్యంపై కన్ను చెదరొద్దు అని హెచ్చరించేదే! ఆయన యథాలాపంగా చెప్పిన మాటలు కావివి. ఒక యోగి అంతరంగ తరంగాల్లో నుంచి విశ్వాంతరాళాల్లోకి ఎగసిన కర్తవ్య వాక్యాలు. తాను స్వయంగా అనుభవించిన విషయాలనే బోధించి, ఘనీభవించిన భారత జాతిని ఉద్ధరించాడు వివేకానందుడు. "నేను సముద్రాన్ని ఆపోశన పడతాను. నేను సంకల్పిస్తే కొండల్నే పిండి చేస్తాను' అంటారు కార్యశూరులు. 'అలాంటి శక్తి, సంకల్పాలతో అవిశ్రాంతంగా శ్రమించినప్పుడే గమ్యాన్ని చేరగలం" అన్నాడు వివేకానంద.



అంతులేని సముద్రాన్ని కూడా అలవోకగా దాటగలననే మనోధైర్యం మనిషికి ఉండాలి. అలుపెరగని పోరాటం మామూలు మనిషిని సైతం యోధుడిగా నిలబెడుతుంది. ఒకసారి వివేకానందుడు కన్యాకుమారి వెళ్లాడు. ఎదురుగా భీకరంగా ఘోషించే సముద్రం. మధ్యలో సాకారంగా కనిపిస్తున్న అద్భుత శిల. ఒక్క ఉదుటున సముద్రంలోకి లంఘిస్తాడు. రెండు కిలోమీటర్లు ఈదుతూ శిలను చేరుకుంటాడు. ఆ కఠిన శిలపై కఠోర ధ్యానానికి పూనుకుంటాడు. మూడు రోజులు నిర్విరామ ధ్యానం. అందులోనే ఏదో అన్వేషణ! దీన భారతాన్ని ధీర భారతంగా మార్చాలనే అన్వేషణ. ఆకలి కడుపులకు కావలసింది మత శోధనలు కాదు, కర్తవ్య బోధనలు అని నిర్ణయించుకుంటాడు. ఆ అంతరంగిక అన్వేషణ ఫలితం దివ్య భారతావని ఆవిష్కరణ. కర్మభూమి ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని ప్రపంచదేశాలకు చాటిచెప్పడం వెనుక ఉద్దేశమూ ఇదే. ఎంతవరకు ఆత్మశక్తి, దైవ భావం భారతదేశానికి ఆధారభూతంగా ఉంటాయో, ఎంతవరకు భారతీయులు ఆధ్యాత్మిక తను, దైవదృష్టిని విడనాడకుండా ఉంటారో, అంతవరకు భారతదేశం ఛేదింపడానికి వీలుకాని అమరస్వరూపమై విలసిల్లుతుంది' అని ఉద్ఘాటించాడు వివేకానంద. ఎంతటి మహావృక్షం వేళ్లయినా నేలలోనే కదా ఉంటాయి! భారతదేశానికి మూల ప్రాతిపదిక ఆధ్యాత్మికత, దైవ చింతన. ఈ రెండిటినీ ఆచరించే వ్యక్తి భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాడు. ఈ విశాల భావనలను విషంగా భ్రమిస్తే, తను కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్న అజ్ఞానిగా మిగిలిపోతాడు. ఎంత ఎత్తుకు చేరినా తటాలున కింద పడిపోతాడు. వివేకానందుడు ఆధ్యాత్మికత పవిత్రతను తెలియజేశాడే కానీ, ఛాందసవాదాలను ఎన్నడూ సమర్థించలేదు. అస్పృశ్యతను నిర్ద్వంద్వంగా ఖండించాడు. పాశ్చాత్య భౌతిక నాగరికతవైపు ఆకర్షితులై, ఆ మార్గాన్ని అనుసరిస్తే ఆధ్యాత్మిక పునాదిపై నిర్మించిన మన జాతీయ సౌధం కూలిపోతుందని హెచ్చరించాడు. ఆధ్యాత్మిక చైతన్యంతోపాటు మానవత్వమూ మహోన్నతమైనదని చాటిచెప్పాడు. వివేకానం దుడు. 'ఓ జగజ్జననీ పార్వతీ! నాకు మానవత్వాన్ని, ధైర్యాన్ని అనుగ్రహించు' అని వాటి ప్రాధాన్యాన్ని తెలియజెప్పాడు. దుర్బలత్వాన్ని తన నుంచి తొలగించాల్సిందిగా అమ్మవారిని వేడుకున్నాడు. మానవత్వానికి ప్రతీకగా తనను మార్చాల్సిందిగా కోరుకున్నాడు. ఈ జాతికి కావాల్సిన లక్షణాలను తనకు ఆపాదించుకొని తానే స్వయంగా కోరాడు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, దానిలోపల వజ్రాయుధంతో తయారైన మనస్సు, పౌరుషం, క్షాత్రవీర్యం, బ్రహ్మతేజస్సు కలిగిన యువత నాకు కావాలని యువతరానికి సందేశాన్ని ఇచ్చాడు. 'మన వేదమంత్రాలలో ఉండే అమోఘ శక్తి వల్ల యువతను మేల్కొల్పుతాను. లేవండి! మేల్కొనండి!' అని యువ భారతానికి దిశా నిర్దేశం చేశాడు. వివేకానందుడి సందేశం అందిపుచ్చుకుందాం. ఉక్కు సంకల్పంతో చెక్కు చెదరని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుందాం. ఆధ్యాత్మిక చైతన్యాన్ని, మానవత్వ పరిమళాల్ని సమ్మిళితం చేసి కొత్త చరిత్రను సృష్టిద్దాం.

## జె కె ఏ షోటోకాన్ కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్

**సూర్య మంథని**



మంథని శ్రీ లక్ష్మి భారతి ఫంక్షన్ హాల్‌లో షోటోకాన్ కరాటే ఇన్ స్ట్రక్టర్ కోంద్ర నాగరాజు ఆధ్వర్యంలో 44 విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టు నిర్వహించటం జరిగింది. అత్యధిక ప్రతిభను కనబరచిన విద్యార్థులకు 5 జూనియర్ రెడ్, 15 ఎల్లో బెల్ట్, 6 ఆరెంజ్ బెల్ట్, 5 గ్రీన్, 5 బ్లూ, 4 పర్పుల్, 4 బ్రౌన్ బెల్టులు, ప్రశంసాపత్రం ప్రదానం చేయటం జరిగింది. గ్రేడింగ్ టెస్ట్ కి ముఖ్య అతిథులుగా వచ్చేసిన మంథని మున్సిపల్ చెర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, మంథని మార్కెట్ కమిటీ చెర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చెర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్ వి కె రవి, మాజీ మార్కెట్ కమిటి చెర్మన్ అజీమ్ ఖాన్, కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో హర్హత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేయటం జరిగింది. కరాటే వలన క్రమ శిక్షణ, శరీర దృఢత్వం, ఆత్మ రక్షణకు కరాటే దోహద పడుతుందని, అలాగే ఈ రోజుల్లో మహిళలు ప్రత్యేకంగ కరాటే ఆత్మ రక్షణ కొరకు నేర్చుకోవాలని చెప్పటం జరిగింది. గ్రేడింగ్ టెస్టు కి షోటోకాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య పర్యవేక్షణలో, సీనియర్ మాస్టర్ పర్శా బక్కయ్య, మారగోని శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనలీ ఠాగూర్ పుట్టిన రోజు వేడుకలను మైనార్టీ సెల్ అధ్యక్షుడు మీర్జా అప్సర్ మహిళా అధ్యక్షురాలు సునీత ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు అన్నం ప్యాకెట్లు కేక్ కట్ చేయడం జరిగింది రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ తోడుగా ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే, ప్రజాక్షేత్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికై అనునిత్యం శ్రమిస్తూ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలుపులో కీలక భూమిక పోషించి, రామగుండం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో ఒక అక్కగా, చెల్లిగా, అమ్మగా కొనియాడబడుతున్న మనాలి రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల ధమోధర్ రావు, శనిగరం తిరుపతి, చాట్ల సాధనానందం, మార్క రాజు, అనుమ రాములు, సారయ్య, నాయక్, మెతుకు అవినాష్, ముకుంద్ రాజేశం, దాసరి రాజి రెడ్డి, ప్రశాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాభిషేకం

**సూర్య, గంగాధర**

గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో ఆ గ్రామ వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం, పవర్ లూమ్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం చేనేత, పవర్ లూమ్స్ కార్మికులు, అనుబంధ కార్మికుల సంక్షేమం కోసం చేనేత అభయ హస్తం కింద రూ.168 కోట్లు కేటాయించడం, నేతన్న పొదుపు, నేతన్న భద్రతా పథకం, నేతన్న భరోసా పథకాలను అమలు చేయడాన్ని హర్షిస్తూ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ, ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చిందం సత్యనారాయణ, గ్రామ పద్మశాలి సంఘం కోశాధికారి చిందం శేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు గుండా రాజేశం, గర్శకుర్తి మాజీ ఎంపీటీసీ చిప్ప లావణ్య-చక్రపాణి కార్మిక సంఘం అధ్యక్షుడు గడ్డం నారాయణ తో పాటు వస్త్ర ఉత్పత్తి వ్యాపారులు, పద్మశాలి సంఘం నాయకులు, కార్మిక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మృతుడు ఉడుత శివ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**సూర్య మంథని**



మంథనిలోని రాఘవ ఇంజనీరింగ్ వర్క్ షాప్‌లో పనిచేస్తున్న వెల్డింగ్ కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందగా ముక్తి ఆశ్రమంలో ఉన్న మృతదేహం వద్ద ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ, ఉడుత శివ గత 20 సంవత్సరాలుగా వెల్డింగ్ కార్మికుడిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న అతనికి భార్య మరియు ఇద్దరు కూతుర్లు ఉన్నారని,కుటుంబానికి ఉన్న పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో ఉందన్నారు.ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.వారు ఉండడానికి కనీసం ఇల్లు కూడా లేదని అన్నారు. ప్రభుత్వం వారి కుటుంబ పరిస్థితిని పరిగణలోకి తీసుకొని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయించి పిల్లలకు ఉన్నత చదువులు అందేల చూడాలని కోరారు. ఆయన వెంట కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామ్ రాజయ్య, సిఐటియు నాయకులు తాతారావు మరియు మీసాల వెంకటేష్, ఇజ్రాయిల్ ఉన్నారు.

## నర్సయ్య గౌడ్ విశిష్ట సేవలకు నంది అవార్డు

**- తెలుగు వెలుగు సాహితి వేదిక నర్సయ్య గౌడ్ కు పట్టాభిషేకం**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త మల్లుగారి నర్సయ్య గౌడ్ నంది అవార్డు అందుకున్నారు. గత 46 సంవత్సరాలుగా విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు సాహితీ కళావేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నర్సయ్య గౌడ్ చేసిన విశిష్ట సేవలను గుర్తించి శ్రీ త్యాగరాయ గాన సభ హైదరాబాదులో శనివారం నంది అవార్డు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు.గత 46 సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి వివిధ రకాల సేవలను ప్రశంసిస్తూ సేవారంగంలో ఇంకా ఉత్సాహంగా స్ఫూర్తిదాయకంగా సమాజానికి సేవలు కొనసాగింపుగా ఉండాలని ఈ నంది అవార్డును బహుకరుస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. విద్య వైద్యం సామజిక సేవ కార్యక్రమాల్లో నిర్విరామంగా స్వచ్ఛందంగా ప్రత్యేకమైనటువంటి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు పొందడం చాలా ఆనందంగా ఉందని జాతీయ స్థాయి నంది అవార్డు గ్రహిత నర్సయ్య గౌడ్ అన్నారు. నంది అవార్డు పొందటానికి సహకరించిన నా మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు నర్సయ్య గౌడ్ తెలిపారు.నర్సయ్య గౌడ్ నంది అవార్డు పొందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో స్వాతంత్ర సమర యోధులు వడ్డే ఓబన్న 218వ జయంతిని పట్టణ అధ్యక్షులు కొడదల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పల్లపు లక్ష్మణ్ పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబన్న జీవితం ఒక గొప్ప స్ఫూర్తిదాయకం అని,వారు మా కులంలో పుట్టడం గొప్పగా భావిస్తున్నామని అన్నారు.ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వడ్డెరల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వడ్డెర భవనానికి స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండుగుల నాంపల్లి, జిల్లా ఉపాధ్యక్షులు దండుగుల వంశీకృష్ణ,జిల్లా కార్యదర్శి శివరాత్రి అయిలయ్య,జిల్లా లీగల్ అడ్వైజర్ బోదాస్ రమేష్,సిరిసిల్ల నియోజకవర్గం అధ్యక్షులు కొడదల మల్లేశం,వేములవాడ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లపు ఇసాక్,సిరిసిల్ల మండల అధ్యక్షుడు శివరాత్రి కనకయ్య, వేములవాడ పట్టణాధ్యక్షుడు శివరాత్రి దేవయ్య, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు అల్లెపు రజినీకాంత్,నాంపల్లి గ్రామ అధ్యక్షులు దండుగుల చిన్న శంకర్, నాగార ఐలయ్య,పల్లపు కొమురయ్య, పల్లపు నాగరాజు,వల్లెపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బహుదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం**

**సూర్య మెట్‌పల్లి**



స్వాతంత్ర్య సమర యోధుడిగా, మాజీ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి అన్నారు. భారత దేశ మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'జై జవాన్, జై కిసాన్' అంటూ ఆయన ఇచ్చిన పిలుపు నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉందన్నారు. ఆయన తీసుకున్న ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు దేశాన్ని శిఖరాగ్రాన నిలిపాయన్నారు. నేడు లాల్ బహదూర్ శాస్త్రిగారి సేవలు దేశానికి ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు. సత్యాగ్రహమే ఆయుధంగా.. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీతో కలిసి అనేక ఉద్యమాలు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకుగా పాల్గొన్న లాల్ బహదూర్ శాస్త్రి దేశం కోసం సర్వం త్యజించి, నిజాయితీగా పనిచేశారని అన్నారు. మహనీయులు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రధానంగా ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ వంటి ఎన్నో ఉద్యమాలు అహింసా మార్గంలో చేపట్టి బ్రిటిష్ వారిని దేశం నుండి పారద్రోలారన్నారు. ఆ మహనీయుల నిస్వార్థ సేవలు, త్యాగాల ఫలితంగా మన మీనాడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మంచి ఆలోచనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, కోఆప్షన్ సభ్యులు పన్నాల మాధవరెడ్డి, నాయకులు నాయిని సురేష్, తిమ్మాపూర్ గ్రామ సింగిల్ విండో చైర్మన్ శ్రావణ్, నాయకులు జాజాల రాజగోపాల్, బుర్ర మహేందర్ గౌడ్, పొన్నాల ఎలేష్, ఎండీ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు

**సూర్య గంగాధర**



జర్నలిస్టులపై ఎవ్వరు దాడులు చేసిన ఉపేక్షించేది లేదని జిల్లా జర్నలిస్టు యూనియన్ (టియుడబ్ల్యూజే) దాడుల కమిటి కన్వీనర్ శ్రీరాం రవీందర్ హెచ్చరించారు. వృత్తిరీత్యా జర్నలిస్టులు అనేక అంశాలపై వార్తలు, కథనాలు రాస్తుంటారని అన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ అక్రమాలను వెలికి తీసే జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన, దాడులు చేసిన ఉపేక్షించే ప్రసక్తేలేదని అన్నారు. జర్నలిస్టు రాజకీయాలకు అతీతంగా వార్తలు, కథనాలు రాయడం జరుగుతుందని, వ్యక్తిగత కక్షలు, దురుద్ధేశాలు జర్నలిస్టులకు ఉండవనే విషయం అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, అధికారులు గ్రహించాలని సూచించారు. జర్నలిస్టులపై ఎవ్వరైన ఏ కారణంతో దాడులకు పాల్పడిన చట్టరీత్యా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. -టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా దాడుల కమిటీ కన్వీనర్ గా శ్రీరాం రవీందర్ జిల్లా జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా దాడుల కమిటీ కన్వీనర్ గా శ్రీరాం రవీందర్ ను నియామకం చేసినట్టు జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ ప్రకటించారు. గంగాధర మండల మన తెలంగాణ విలేకరిగా పని చేస్తున్న శ్రీరాం రవీందర్ గతంలో జిల్లా జర్నలిస్ట్ యూనియన్ కార్యవర్గ సభ్యులుగా పని చేయగా, గంగాధర ప్రెస్ క్లబ్ కోశాధికారిగా పని చేశారు. జర్నలిస్టుల సమస్యపై మంచి అవగాహన, సీనియర్ జర్నలిస్టుగా అనుభవం గల శ్రీరాం రవీందర్ నియామకం పట్ల గంగాధర మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి, ముఖ్య సలహాదారులు చిందం రాజమౌళి, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి జనార్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజే) దాడుల కమిటి కన్వీనర్ గా తనను నియామకం చేసిన జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నగునూరి శేఖర్, జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులకు, కార్యవర్గానికి, తన నియామకానికి సంపూర్ణ సహకారం అందించిన మిత్రులకు శ్రీరాం రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# అలిశెట్టి రచనలు అక్షర కర దీపికలు

**- ప్రముఖ సినీ నటులు బలగం సత్తన్న**

**సూర్య జగిత్యాల**



కళాశ్రీ సాహితీ వేదిక జగిత్యాల జిల్లా అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో శనివారం జగిత్యాలలోని శ్రీ సుఖీభవ హాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి కార్యక్రమంలో అలిశెట్టి చిత్ర పటానికి పూల మాలలు వేసి రేండు నిమిషాలు వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినీ నటుడు బలగం సత్తన్న మాట్లాడుతూ అలిశెట్టి రచనలు అక్షర దీపికలు అని కొనియాడారు. జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి మాట్లాడుతూ కళలకు కళాకారులకు, సాహితీ వేత్తలకు జగిత్యాల నిలయం అని, పీడిత ప్రజల పక్షాన అలిశెట్టి రచనలు కొనసాగాయని ఇక నుండి తెలంగాణ ప్రభుత్వం అలిశెట్టి పేరు మీద అవార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కోరుతున్నామని అన్నారు. తెలంగాణ అలిశెట్టి రాష్ట్ర స్థాయి పురస్కారాలను డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, డాక్టర్ పొన్నం రవిచంద్ర, గాయకుడు మురళీ మధు, డాక్టర్ రాధ కుసుమ, డాక్టర్ డి. వాణి, మాదారపు వాణిశ్రీలకు బలగం సత్తన్న, చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మన్ చేతుల మీదుగా అందజేశారు. కవులు కళాకారుల పాటలు, కవిత గానం అలరించాయి. చిన్నారి సేజల్ సాన్వి భరత నాట్యం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రోగ్రాం కన్వీనర్ ఏ వి ఎన్ రాజు, సంధాన కర్తలు మద్దెల సరోజన, అయిత అనిత, లక్కరాజు శ్రీ లక్ష్మీ, ఉజగిరి జమున, డాక్టర్ చిందం అంకారపు సునీత, శ్రీరామోజు సంగీత, ఓదెల గంగాధర్, బోగ అశోక్, మాడిశెట్టి శ్రీనివాస్, కాసు మహేందర్ రాజు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, కొమురవెల్లి లక్ష్మీ నారాయణ, రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం

**- టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**



పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులకు 2025 డైరీలను, క్యాలెండర్లను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి,హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. 116 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రిటైర్మెంట్ ప్రయోజనాలు ఇచ్చేలా,సీ.వి.పి.మినహాయింపు కోర్టుకు వెళ్లని వారికి సైతం వర్తింపజేయాలని హైకోర్టును ఆశ్రయించామన్నారు. 45 రోజుల్లో ప్రయోజనాలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలిసి పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం విన్నవించగా, సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, మహిళా కార్యదర్శి బి.కరుణ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి యాకూబ్,కార్యదర్శి వీరారెడ్డి,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు ,ఉప్పుగళ్ల మురళీదర్,ఎం.డి.ఇక్బాల్,విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కూడార్రై ఉత్సవం

**సూర్య మెట్‌పల్లి**



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని మురళీకృష్ణ ఆలయం, వెంకటేశ్వర ఆలయాల్లో శనివారం కూడార్రై ఉత్సవాలను అత్యంతవైభవంగా నిర్వహించారు. 108 ఇత్తడి, గంగాళాల్లో పాయసాన్ని గోదా రంగనాథ స్వామికి నివేదించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మహాజన్ నర్సింలు, మురళీకృష్ణ ఆలయ అధ్యక్షులు మైలారపు లింబాద్రి భక్తులు పాల్గొన్నారు.

# జ్ఞానోదయలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



జ్ఞానోదయ డిగ్రీ,పీజీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా శనివారం విద్యార్థినిలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలిపేందుకు కళాశాలలో వివిధ పండగలను ముందస్తుగా నిర్వహిస్తున్నామని వీటి ద్వారా విద్యార్థులకు పండగలపై అవగాహన కలుగుతుందన్నారు. విద్యార్థులకు నిర్వహించిన రంగవల్లుల పోటీలో డాక్టర్ ఎఫ్సిబా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వి సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్యాల మండల బిజెపి అధ్యక్షుడుగా గాజుల మల్లేశం

**సూర్య మల్యాల**



మల్యాల మండల బీజేపి పార్టీ అధ్యక్షుడుగా గాజుల మల్లేశం శనివారం ఎన్నికయ్యారు. రాష్ట్ర పార్టి ఆదేశాల మేరకు ఆయనను నియమించినట్టు పార్టి ఎన్నికల అధికారి కాశం వెంకటేశ్వర్లు తెలిపారు. అధ్యక్ష పదవి కోసం ముగ్గురు నాయకుడు బోట్ల ప్రసాద్, గాజుల మల్లేశం, బొబ్బిలి వెంకట స్వామి, పోటీ పడగా మండలం లోని బూత్ కమిటీల అభిప్రాయ సేకరణ చేసి గాజుల మల్లేశంని మండల అధ్యక్షునిగా పార్టి నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా తన కీ మండల బీజేపి అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన బీజేపి రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని విజయం సాధించడం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కొడిమ్యాల బిజెపి మండల అధ్యక్షులుగా బండ నరసింహా రెడ్డి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల బిజెపి అధ్యక్షులుగా మండలంలోని అప్పారావు పేట గ్రామానికి చెందిన బండ నరసింహా రెడ్డి నీ బిజెపి పార్టీ హైకమాండ్ శనివారం నియామకం చేసి ప్రకటించింది. బండ నరసింహా రెడ్డి పూడూరు సింగిల్ విండో డైరెక్టర్‌గా భాద్యతలు నిర్వహిస్తున్నారు. బిజెపి పార్టీ మండల కిసాన్ మోర్చ అధ్యక్షులుగా గతంలో భాద్యతలు నిర్వహించారు. మండలంలో భవిష్యత్‌లో కార్యకర్తలను అందరిని కలుపుకొని బలమైన ప్రతి పక్షంగా పని చేసి మండలంలో పార్టీ నీ బలిపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని నాకు ఈ అవకాశం ఇచ్చిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు, సీనియర్ నాయకులకు పార్టీ పెద్దలకు, సహకరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ చిత్రపటానికి నేతన్నల పాలాభిషేకం

**సూర్య పెగడపల్లి**



చేనేత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత అభయ హస్తం పథకంపై నేత కార్మికులు హర్షిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి, విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా పలువురు నేతన్నలు మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత అభయహస్తం పథకం ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా నేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.168 కోట్లు కేటాయించిందని, నిరుపేద కార్మికులకు ఈ పథకం ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు భోగ గంగాధర్, కోశాధికారి బోగ గోపికృష్ణ, గాలిపెల్లి సత్తయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల నర్సయ్య, మంద నారాయణ, పెంట అశోక్, సత్యనారాయణ, పోశయ్య, మల్లేశం, మల్లయ్య, అనిల్, శ్రీనివాస్, సత్తయ్య, ఆంజనేయులు, శంకరయ్య, మధుసూదన్, బక్కయ్య, మల్లేశం, నర్సయ్య, కిషన్, రాజు, మల్లేశం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టీపీసీ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద, మొదటి తరం పవర్ స్టేషన్

## -ప్రాజెక్ట్ హెడ్ గా ఇక్కడికి తిరిగి రావడం సంతోషంగా ఉంది
## -చీఫ్ జనరల్ మేనేజర్ చందన్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం ఎన్టీపీసీ పవర్ స్టేషన్ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద, మొదటి తరం పవర్ స్టేషన్ అని ఆ పవర్ స్టేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ చందన్ కుమార్ సమంత అన్నారు. ఈ మేరకు శనివారం ఇక్కడి ఎన్టీపీసీ లోని ఈడిసి మిలీనియం హాల్ లో జరిగిన మీడియా ఇంటరాక్షన్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. 1988లో రామగుండం నుండే తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమైందని, ఎన్టీపీసీ కి చెందిన పలు పవర్ స్టేషన్లలో వివిధ హోదాలలో పని చేసి జనవరి 4న రామగుండం, తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లకు హెడ్‌గా తిరిగి ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఎన్టీపీసీ వృద్ధిలో రామగుండం ప్లాంట్ యొక్క క్రియాశీల పాత్రను ఆయన వివరించారు. డిసెంబర్ 24 వరకు రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా మొత్తం జనరేషన్ సుమారు 11 బిలియన్ యూనిట్లు అని, తెలంగాణ సూపర్



థర్మల్ పవర్ స్టేషన్ దశ-%×% యొక్క మొత్తం జనరేషన్ సుమారు 7.6 బిలియన్ యూనిట్లు అని తెలిపారు. సెప్టెంబర్ 2024లో తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ అత్యధిక డే గ్రాస్ జనరేషన్ 37.377 మిలియన్ యూనిట్లు అని, తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లకు సంబంధించిన యూనిట్-1, యూనిట్-2 వరుసగా 104,183 రోజులకు పైగా నిరంతర ఆపరేషన్‌లో ఉండడం గొప్ప విషయమని అన్నారు. రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ల యొక్క పాత యూనిట్ల పునరుద్ధరణ, ఆధునీకరణ ద్వారా వివిధ సాంకేతిక నవీకరణలు చేయబడ్డాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణ చర్యగా తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కు సంబంధించిన రెండు యూనిట్ల ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (సాక్స్ తొలగింపు కోసం) సెప్టెంబర్ 2024లో ప్రారంభించబడిందని ఇంకా ఎన్టీపిసి రామగుండంలో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ సిస్టమ్, ఈఎస్పీ, ఆర్అండ్ఎం యొక్క సంస్థాపన పురోగతిలో ఉందని తెలిపారు. అంతేకాకుండా సమీప గ్రామాల ప్రాంతాల అభివృద్ధికి సహకరించడంతోపాటు, ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని సిజిఎం వివరించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఎన్టీపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన జిఎంలు ఏకే.త్రిపాఠి, ఏఆర్.డాష్, సంపత్, సంతోష్ తివార్, కేసి.సింఘా రాయ్, హెచ్ఆర్ విభాగం ఉన్నతాధికారి బిజోయ్ కుమార్ సిక్దర్, ఏజీఎం డిఎస్.రావత్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు,కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం - జిల్లా సేవాదల్ అధ్యక్షులు మోర రాజు

**సూర్య తంగళ్లపల్లి**

తెలంగాణ ప్రభుత్వం చేనేత, మరమగ్గాల కార్మికులకు,అనుబంధ కార్మికుల సంక్షేమం కొరకు జీవో నెంబర్ మూడు ద్వారా తెలంగాణ చేనేత అభయ హస్తం లో భాగంగా నేతన్న పొదుపు, నేతన్న భద్రత,నేతన్న భరోసా పథకాలు అందించినందుకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆవరణలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పద్మశాలి సంఘం నాయకులు,నేత కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మోర రాజు మాట్లాడుతూ నేత కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు అభయ హస్తం పథకాన్ని అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ చేనేత అభయ హస్తం లో భాగంగా జీవో నెంబర్ మూడు ద్వారా నేతన్న పొదుపు, చేనేత,మరమగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకం యొక్క కాలపరిమితి 36 నెలల నుండి 24 నెలలకు తగ్గించడం జరిగిందని,నేతన్న భద్రత పథకం ద్వారా చేనేత,మరమగ్గాల కార్మికులకు ఈ పథకం ద్వారా కార్మికుడు ఏదైనా కారణం చేత మరణించిన వారి నామినీకి ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని,వృత్తిలో ఉండి వయసుతో సంబంధం లేకుండా ఉన్న కార్మికులకు ఇది వర్తిస్తుందని,నేతన్న భరోసా పథకం ద్వారా చేనేత కార్మికులకు సంవత్సరానికి 18000 వేల రూపాయలు చేనేత అనుబంధ కార్మికులకు 6000 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి ఆనందం,ఆంకారపు మహేష్,భీమినిఅశోక్,లక్ష్మీనర్సు,నారాయణ,గంగాధర్,శ్రీధర్,కార్మిక సంఘాల నాయకులు,చేనేత,పవర్ లూమ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కంఫర్ట్ గ్రామర్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ ఆర్నకొండ సౌమ్య-వినయ్ లు ఈ ముగ్గుల పోటీలను ప్రారంభించారు. తెలంగాణలో అతిపెద్ద మహిళల పండుగ అయిన సంక్రాంతి రోజు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. నేటి తరం పిల్లలు పాత తరం పండగలను గుర్తుంచుకొని, సంప్రదాయాలను పాటించాలని వారు కోరారు. మన దేశ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన రంగులవల్లి ముగ్గుల పోటీలు పలువుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు పర్వీన్, భారతి,లక్ష్మీ జ్యోత్స్న, సంధ్యా, వసంత, శిరీష, కవిత,చంద్రలేఖ, సౌజన్య, మౌనిక, విజయలక్ష్మి, రవళి, రజిత,సలీమా బేగం, కుమార్ పాల్గొన్నారు.

### ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు

కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను పాఠశాల ఆవరణలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి,విద్యార్థులకు భోగి పండ్లను చిన్నారుల యొక్క తల్లిదండ్రులతో పోయించడం జరిగింది. అనంతరం భోగి మంటలు, ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థి,విద్యార్థులు గాలిపటాలను ఎగురవేసినారు. పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మన యొక్క సంప్రదాయాన్ని విద్యార్థి విద్యార్థులకు అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి, జేబా ఫౌజియ, చామంతి, రజిత అధిక సంఖ్యలో మహిళా మణులు పాల్గొన్నారు

# వాహన ప్రయాణంలో భద్రంగా వుండాలి.

**సూర్య. ఇల్లంతకుంట.**

వాహనాల డ్రైవింగ్ లో జాగ్రత్తలు పాటించి, గమ్యం చేరాలని వాహన దారులకు మోటారు వాహనాల తనిఖీ అధికారి జీ.వంశీధర్ అన్నారు. శనివారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణా శాఖ అధికారి వి,లక్ష్మన్ ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో మోటారు వాహన తనిఖీ అధికారి జి వంశీధర్ సహాయక మోటారువాహన తనిఖీ అధికారి బి, రజనీదేవి, పృథ్వీరాజ్ వర్మ లు, వాహనా దారులు కలిసి జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను పాఠశాల లకు తీసుకెళ్ళే వాహనాల డ్రైవర్స్ కి రోడ్డు భద్రతా, ప్రయాణం,జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే కలుగు ఇబ్బందులు చట్టరీత్యా తీసుకునే చర్యలకు గురించి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ బస్సు స్టేషన్ నందు ప్రయాణికులను చేరవేసే ఆటోరిక్షా వారికీ తగు సూచనలు తెలిపారు. రోడ్డుపైన వాహనం నడుపు సమయములో నిదానముగా రోడ్డుపైన వెళ్లే ఇతరవాహనాలకు ఇబ్బంది కలుగకుండా ప్రయానికులను ఇంటికి చేరావేయాలని తెలిపారు. మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ, తోటి ప్రయానికులతో ముచటిస్తూ డ్రైవర్ సీట్ ఇరుపక్కల ప్రయానికులను కూర్చోపెట్టు కోవద్దని, డ్రైవర్స్ యూనిఫార్మ్ ను ధరించవల్సిందిగా లేనియెడల ఫైన్ వేయడం జరుగుతుందని ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కానిస్టేబుల్ ప్రశాంత్, హోమ్ గార్డ్ ఎల్లయ్య,ఆటో యూనియన్ అధ్యక్షులు పి, సాయిలు ఇమ్రాన్,రవి,ఆర్టిసి కంట్రోలర్ ఇ. లక్ష్మినారాయణ, మండల ప్రజలు పాల్గొన్నారు.

# యువ ఉద్యోగుల చేతుల్లో సింగరేణి ఉజ్వల భవిష్యత్తు

## -మేనేజ్మెంట్ ట్రైనీ శిక్షణా తరగతుల ముగింపు
## - ఆర్జీ-2 జీఎం బండి.వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో నూతనంగా నియమించబడిన ఎక్స్టర్నల్ మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్, హైడ్రో జియాలజీ విభాగాలకు చెందిన అభ్యర్థులకు నిమ్ లో నిర్వహించిన ఇండక్షన్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి. వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ శిక్షణ ద్వారా సంస్థ స్తితిగతులు, మన ద్వారా సంస్థను ఏవిధంగా ముందుకు తీసుకువేళ్ళాలనే విషయాలను అవగాహన చేసుకొవచ్చునని అన్నారు. అందరు పని చేసినట్లుగా మూసా దోరణిలో కాకుండా మన వల్ల సంస్థకు కానీ, ఉద్యోగికి కానీ ఉపయోగ పడే విధంగా అదునాతన సాంకేతిక పరిజ్ఞానన్ని అందిపుచ్చుకుంటూ సంస్థలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. ఈ శిక్షణలో ఉన్న 29 మంది ట్రైనీ మైనింగ్, ఇద్దరు హైడ్రో జియాలజీ ట్రైనీ లకు రెండు వారాల పాటు సింగరేణి సంస్థలో వినియోగిస్తున్న అదునాతన సాంకేతిక పరిజ్ఞానం, బొగ్గు నాణ్యత, ఎస్.డిఎల్, ఎల్.హెచ్.డి యంత్రాలు, లాంగ్వాల్, పర్యావరణం, హెల్త్, మెడికల్, పౌర సంభందాలు, టర్మినల్ బెనిఫిట్స్, వెల్ఫేర్, సర్ఫేస్ మైనర్, కంటిన్యూస్ మైనర్, కమ్యునికేషన్ స్కిల్స్, మోటివేషన్ స్కిల్స్, రెస్క్యూ, ఐటి ,సర్వే విభాగాల పైన తదితర అంశాల పైన శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, డిజిఎం నిమ్ ఎస్డీఎం హుస్సైనీ, డిజిఎం సివ్మార్స్ జీవీఎన్ విజయ్ కుమార్, డీజీఎం డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం (పర్సనెల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, మేనేజ్మెంట్ ట్రైని శిక్షణ తరగతుల వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తో చెల్మెడ మర్యాదపూర్వక కలయిక

**సూర్య వేములవాడ**



బీఆరెస్ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావును ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ లో వేములవాడ నియోజకవర్గ బీఆరెస్ ఇంచార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోరా జాన్సన్ గ్లోబల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని కోరా జాన్సన్ పాఠశాల లో చిన్నారులకి ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ధీనిలో భాగంగా చిన్నారులు హరిదాసు వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు చిన్నారులకి భోగి పళ్లు పోసారు,ఎడ్ల బండి, గంగిరెద్దుల వేషధారనథో ,విద్యార్థులకి రంగవల్లుల పోటీలు నిర్వహించారు గొబ్బెమ్మలు పెట్టి ఆటపాటలతో అలరించారు. పిండివంటలను తెచ్చి పంచిపెట్టి సందడి చేశారు పాటశాల ప్రాంగణంలో పాయసాన్ని వండి విద్యార్థులకి పంచి పెట్టారు ముందుగా పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్,రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగళ సంతోష్ రెడ్డి పాఠశాల మైదానంలో అమ్మవారి ముందు జ్యోతిప్రజ్వలన చేసి భోగిమంటలు వెలిగించి డైరెక్టర్లు మాట్లాడుతు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను కొత్తపంటల యొక్క ప్రాధాన్యతని రైతుల గొప్పతనాన్ని విద్యార్థులకి వివరించారు తల్లిదండ్రులకు సంక్రాంతి శుభకాంక్షలు తెలియజేసారు. తధుపరి ఉపాధ్యాయులు చిన్నారులు గాలిపాటలు ఎగురవేసి సంధడి చేసారు. ఇ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పోయిన మొబైల్ ఫోన్ అందజేత

**సూర్య పెగడపల్లి**



పోగొట్టుకున్న మొబైల్ ఫోను తిరిగి బాధితుడికి అందజేసినట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు. మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన పోరండ్ల అజయ్ తన మొబైల్ గత వార క్రితం పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేసి మొబైల్ ను కనుక్కొని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో అజయ్ కి అప్పగించారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లయితే, మొబైల్ ఫోను కనుక్కొని బాధితులకు అందజేసే అవకాశం ఉందని ఎస్ఐ, పీసీ ఎల్లయ్య తెలిపారు.